ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 26, జూలై 2025
16 పేజీలు



హాస్పిటల్లో వైద్య సేవల తీరు పట్ల

## కలెక్టర్ తీవ్ర అసంతృప్తి

- పి.హెచ్.సిని వెంటనే తరలించాలని కలెక్టర్ ఆదేశాలు
- కేవలం రెండు కాన్పులు చేయడంపై కలెక్టర్ ఆగ్రహం
- కాలేజీని సందర్శించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

16వ పేజీలో...

ఒక ఒరలో...

# రెండు కత్తులు



- ఎంఎల్ఎ..మాజీ ఎంఎల్ఎ డిష్యుం డిష్యుం
- భద్రాచలం కాంగ్రెస్‌లో అదుపు తప్పిన ఆధిపత్యపోరు
- యదేచ్ఛగా భౌతిక దాడులు
- పోదెం వీరయ్య అనుచరుల దౌర్జన్యమంటూ నిరసనలు
- తీవ్రంగా గాయపడ్డ శాసనసభ్యుడి వర్గీయుడు శ్రీను
- హాస్పిటల్లో వెంకట్రావు పరామర్శ
- ఎఎస్‌పి కి ఫిర్యాదుతో వీధికెక్కిన పరువుమర్యాదలు
- "చే" జారిపోతున్న అధికార పార్టీ ప్రతిష్ఠ
- చోద్యం చూస్తున్న అధిష్ఠానం

ఒక ఒరలో ఎప్పుడూ రెండు కత్తులు ఇమడవు. అందునా రాజకీయాల్లో అసలు వీలు కాదు. భద్రాచలం అధికార కాంగ్రెస్‌లో ఇప్పుడితే సూత్రం ఆ పార్టీ పరువుని ఒడ్డునే ఉన్న గోదాట్లో ముంచేస్తున్నది. మాజీ శాసనసభ్యులు రాష్ట్ర అటవీకార్పొరేషన్ చైర్మెన్ పొదెం వీరయ్య, ప్రస్తుత శాసనసభ్యులు తెల్లం వెంకట్రావుల మధ్యన పచ్చగడ్డి వేస్తే భగ్గున మండేంత ఘర్షణవాతావరణం ఏర్పడి క్యాడర్‌ని అతలాకుంతలం చేస్తున్నది. రెండు ప్రధాన వర్గాలుగా విడిపోయి, ప్రతీదానికీ ఒకరిపై మరొకరు కత్తులు దూసుకునేదాకా వ్యవహారం చేరింది.

– భద్రాచలం, ప్రభాతవార్త







16 లో..

అవినీతి మురళీధర్‌తో ములాఖత్ అయిన

# మాజీ ఎమ్మెల్యే

## కాళేశ్వరం అవినీతి ముద్ర పడ్డ అధికారితో ఆర్థిక సంబంధాలు

### మరో కాంట్రాక్టర్‌ను విచారిస్తున్న ప్రత్యేక నిఘా వర్గాలు



16 లో..

ఖమ్మం బ్యూరో, (ప్రభాతవార్త)

కాళేశ్వరంతో పాటు పలు నీటిపారుదల ప్రాజెక్ట్ లకు ఇంజనీరింగ్ చీఫ్ గా వ్యవహరించిన మురళీధర్ రావు పై పలు అవినీతి ఆరోపణలు రావడంతో ఏసీబీ అధికారులు ఆయనను ఇటీవల అరెస్ట్ చేసి చంచల్ గూడ జైలు కు పంపారు.ఆదాయానికి మించిన మితిమీరిన ఆస్తులు కూడా బెట్టిన అంశంపై అవినీతి నిరోధక శాఖ విచారిస్తోంది.ఈనెల 15న ఆయనకు సంబంధం ఉన్న రాష్ట్రంలోని హైద్రాబాద్, కరీంనగర్, వరంగల్ తదితర జిల్లాలలో ఏకకాలంలో 11 చోట్ల ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించి జైలుకు


గిరిజన చట్టం

# తల నరికారు

- "పేట" మండల రెవెన్యూ బరితెగింపు
- అరకోటి విలువైన వితంతు భూమికి ఎసరు పెట్టారు
- పట్టాదారుకి అక్రమ వారసత్వం అంటగట్టారు
- 1/70 సవరణకు విరుద్ధంగా దొంగ పార్టేషన్
- డబ్బు లావాదేవీ తేడాతో ఆలస్యంగా వీధికెక్కిన భాగోతం
- ఓ తహశీల్దార్ చేతివాటం
- తమకూ ఇలానే ఆర్ఓఆర్ ఇవ్వాలంటూ పేదల డిమాండ్

అశ్వారావుపేట/ప్రభాతవార్త

అశ్వారావుపేట మండలంలో ఆదో మారుమూల "గిరిజన గ్రామ రెవెన్యూ". 1970 ఫిబ్రవరి 3 వ తేదీ తరువాత ఈ మోజెలో గిరిజనేతర రైతుల మధ్యన భూముల క్రయవిక్రయాలు పూర్తిగా నిషిద్ధం. క్లాస్1, క్లాస్2 వారసులయి, (ఆ కుటుంబంలోని రక్తసంబంధీకులైతేనే) యజమాని మరణించిన పరిస్థితుల్లో ఆ స్థిరాస్తుల పంపకాలకు సంబంధించిన ఇన్‌హెరిటెన్స్‌ని మాత్రమే అనుమతించాల్సి ఉంటుంది. ఒకే



2 లో..

## గిరిజన చట్టం తల నరికారు

### (మొదటి పేజీ తరువాయి..)

కుటుంబానికి "చెందని" గిరిజనేతరులెవ్వరూ ఒకరినుంచి మరొకరు ఈ ఏజన్సీ గ్రామంలో భూములను కొనుగోలు చేయరాదు..,చేసినా ఏదో గుట్టుగా వ్యవహారాన్ని నడుపుకోవాలి తప్ప, రెవెన్యూ రికార్డుల్లో యాజమాన్య హక్కుల బదిలీ కూడదు. ఇది రూల్. కానీ పైన పేర్కొన్న షెడ్యూల్డ్ ఏరియాలో దాదాపు నాలుగేళ్ల క్రితం ఆనాడు ఇక్కడ పనిచేసి నేటికీ వాగొడ్డుగూడెం వివాదంలో మునిగి తేలుతున్న ఓ "తహశీల్దార్" ఏజన్సీ చట్టానికి నిలువునా పాతరేసి అడ్డగోలుగా ఇద్దరు గిరిజనేతర వ్యక్తుల మధ్యన అక్రమంగా సాగిన భూ క్రయానికి రాజముద్ర వేసి పారేశారు. పట్టాదారు వితంతువు. ఆమె భర్త చనిపోయి పుట్టెడు దుఖ్ఖంలో ఉన్నస్థితిలో తనకున్న దాదాపు రూ.అరకోటి ఖరీదైన వ్యవసాయ భూమిని మరో గిరిజనేతర రైతుకు అమ్ముకున్నారు. ఇలాటివి ఏజన్సీలో సర్వసాధారణం. కానీ సదరు తహశీల్దార్ ఈ అక్రమ లావాదేవీకి "ఆర్ఓఆర్" ఇచ్చేశారు. ఇక్కడ జరిగిందేమంటే ఈ ఆస్తిని కొన్నవారికీ అమ్మినవారికీ మధ్యన ఏవిధమైన వారసత్వమూ..కాకరకాయా లేదు. ఆ కుటుంబం వేరు, ఈ కుటుంబం వేరు. కానీ మన తహశీల్దార్ సార్ వీరిమధ్యన వారసత్వమున్నట్లుగా ఒకరిపేరిట ఉన్న భూమిని మరొకరికి మార్చి ఏకంగా డిజిటల్ పాస్‌బుక్ ఇప్పించేశారు. ఇది వైట్ ట్రాన్సెక్షన్. ఎప్పటికీ చెల్లుబడి కాదు. రూ.లక్షలు చేతులు మారినట్లు తీవ్ర ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

### సెల్ఫ్ డిక్లరేషన్ ఇచ్చేస్తే చార్మినార్ అమ్మేస్తారు

రెవెన్యూ అధికారులు వింత వాదన చేస్తున్నారు. ఇంతటి ఘోరానికి పాల్పడికూడా ఇందులో తమ తప్పేమీ లేదనీ, దోషమంతా రద్దుకాబడిన "ధరణి" దే అని, అమ్మేవారూ కొనే వారు ఇద్దరూ కలిసి తమ వారసత్వ వివరాలను సెల్ఫ్‌డిక్లరేషన్ ద్వారా ఇచ్చేస్తే చాలని, తత్తిమా విషయాలతో తమకు పనిలేదని, అందువల్ల ఇలాంటి తప్పుడు పనులు దొర్లినా తమకేం సంబంధం ఉండదని తెలివిగా వాదిస్తున్నారు. అంతే కాదు ఇలాంటి సంఘటనే గతంలో కారేపల్లి మండలంలో జరిగితే, తీరా విషయం బయటపడి, దొంగ వారసత్వాల డిక్లరేషన్ అని తేలితే అక్కడి తహశీల్దార్ అలా తప్పుడు వాంగ్మూలమిచ్చినందుకు పోలీస్ కేసు పెట్టారు. మరి ప్రస్తుత దొంగ వారసత్వానికి కూడా అదేవిధంగా ఫిర్యాదు చేస్తారా అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. అంతేకాదు నిజమైన వారసత్వాల డిక్లరేషన్‌కి కూడా ఈ తహశీల్దార్లు కొడిగుడ్డుమీద ఈకలు తీసేందుకు నానా తంటాలు పడి పొంతనలేని ప్రశ్నలతో ప్రజలను పీడించుకుతింటారు కదా. మరి దొంగ వారసత్వాల విషయంలో సెల్ఫ్ డిక్లరేషన్లు ఇచ్చేసుంటే వీళ్లెలా కళ్ళుమూసుకున్నట్లు. పైగా సంబంధిత రెవెన్యూఇన్‌స్పెక్టర్ ఇది క్రమ వారసత్వమా అక్రమ మా అని తనంతట తానుగా ఓ రిపోర్ట్ తయారుచేసి ఫైల్ చేస్తేనే తప్ప, తహశీల్దార్ ఆర్ఓఆర్ ప్రొసీడింగ్ (అసలు ప్రొసీడింగ్ ఒకవేళ ఉంటే) ఇవ్వరు. మరి ఆర్ఐ రిపోర్ట్ ఏమిటో బయటకు తేలాలి.

ఇక్కడ ఇంకో గమ్మత్తయిన విషయం ఉంది. తప్పుడు పనులు బయటకు రాకుండా ఉండేందుకు ఆన్‌లైన్లో వీరి పహణీ వివరాలను దాచేసుకుంటున్నారు. వీరికి తెలియని విషయం ఏమంటే వన్‌బి నుంచి ఎలా తప్పుకుంటారు. వాస్తవానికి నిరుపేదలకు సంబంధించి ఇలాటి సర్దుబాట్లు ఏమైనా జరిగినా, సన్నకారు రైతులులే అని వదిలేయవచ్చు. కానీ ఇప్పుడు చెబుతున్నది.,

దొంగ వారసత్వాన్ని పొందిందీ.,ఓ శ్రీమంతుడు. అదే పేదలెవరైనా వెళ్ళి తమకు కూడా ఇలాంటి పనిచేసిపెట్టమంటే ఈ రెవెన్యూ వాళ్ళు ఒప్పుకుంటారా. అబ్బే దొంగ వారసత్వాలు చేయమని తెగేసి చెబుతారు. కానీ ఎకరాకు రూ.లక్ష విసిరేస్తే కొండమీది కోతుల్నయినా వీళ్ళు దింపి చూపిస్తారు. తలలు తీసి తలలు పెట్టేస్తారు. ఎవరైతే విక్రేత ఉన్నారో వారికి నేటికీ పూర్తిస్థాయి "అమ్మకం తాలూకా నగదు ముట్టని కారణంగా" ఈ వ్యవహారం చిలిచి చిలికి గాలివానలా మారి ప్రభాతవార్త దాకా చేరింది. ఈ కుంభకోణంమీద ప్రభాతవార్త మరిన్ని ఆసక్తికర విషయాలను వెల్లడిస్తుంది.



## పామాయిల్ తోట ధ్వంసం..

### రైతుకు తీవ్ర నష్టం..

### పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు..

### న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు

**ఇల్లందు, జూలై 24, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీలో జరిగిన ఒక సంఘటన రాష్ట్రవ్యాప్తంగా రైతాంగాన్ని ఆందోళనకు గురిచేస్తున్నది. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని సాగు చేస్తున్న పామాయిల్ తోటను కొందరు దుండగులు రాత్రికి రాత్రే ధ్వంసం చేయడంతో గిరిజన రైతు తీవ్రంగా నష్టపోయాడు. మొక్కల ధ్వంసం పై ధరావత్ సంజన, వీరన్న అనే రైతు దంపతులు కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత రైతులు కోరారు.

### పంట నష్టపోయి ఆందోళన..

పోలంపల్లి, ఇల్లెందుకు చెందిన కొందరు దుండగులు జూలై 23 రాత్రి సమయంలో ధ్వంసం చేసినట్లు ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 179/39/లు1/1/1/1/2/1 (5.00 ఎకరాలు) ధరావత్ వీరన్న పేరు మీద, 179/39/6 (4.10 కుంటలు) మొత్తం తొమ్మిది ఎకరాల పది గుంటలు (9:10) ధారావత్ సంజన భూముల్లో పామాయిల్ మొక్కలను సాగు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఉద్యానవన శాఖ ద్వారా సబ్సిడీపై పొందిన ఈ మొక్కలను రైతు వీరన్న జూలై 16న వరి పొలంలో నాటాడు. మొక్కలు నాటి వారం అయిన తరువాత దుండగులు ఈ మొక్కలన్నింటినీ ధ్వంసం చేసి, సమీపంలోని అటవీ శాఖ వారు కొట్టిన ట్రెంచ్ లో పడేసారు. ఇది దుండగుల క్రూరత్వాన్ని, రైతుల పట్ల వారికి ఉన్న నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తుందని బాధిత రైతు దంపతులు ఆందోళన వ్యక్తం చేశారు.

### పంట నష్టంతో పాటు కంచె ధ్వంసం..

పంట నష్టం ఒక్కటే కాకుండా దుండగులు తమ దౌర్జన్యాన్ని మరింత కొనసాగించారని స్పష్టమవుతుంది. పొలం చుట్టూ రక్షణగా వేసిన సుమారు 30 కంచె రాళ్లను గొడ్డళ్లతో పగలగొట్టారు. ఈ చర్య వల్ల రైతుకు వేలాది రూపాయల అదనపు నష్టం వాటిల్లిందని కన్నీరు మున్నీరుగా విలపించారు. కంచె రాళ్లను పగలగొట్టడం ద్వారా, రైతులు తమ పొలాలను రక్షించుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలను కూడా దుండగులు అడ్డుకున్నారని తెలుస్తుంది. ఇది కేవలం ఆస్తి నష్టం మాత్రమే కాదని, ఒక రైతుకు ఉన్న ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే చర్య అని ఆ ప్రాంత రైతులు పేర్కొంటున్నారు.

### ప్రభుత్వ రాయితీ పథకాలపై గొడ్డలి పెట్టు..

తెలంగాణ ప్రభుత్వం పామాయిల్ సాగును రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుంది. పామాయిల్ సాగు ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తుంది. ఇందులో భాగంగా మొక్కలతో పాటు డ్రిప్ సిస్టమ్‌ను కూడా సబ్సిడీ పథకం కింద రైతులకు మంజూరు చేస్తున్నది. రైతులు తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపడుతున్న ఈ మంచి ప్రయత్నాలను కొందరు దుండగులు అడ్డుకుంటున్నారని అర్థమవుతుంది. ఇలాంటి చర్యలు ప్రభుత్వ లక్ష్యాలను దెబ్బతీయడమే కాకుండా, రైతుల ఆశలపై నీళ్ళు చల్లుతున్నట్లు ఉందని తెలుస్తుంది. ఇది ప్రభుత్వ పథకాల అమలుకు పెను సవాలుగా మారిందనేది వాస్తవం. ఈ ఘటన రైతు జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. కష్టపడి అప్పులు చేసి నాటిన పంట క్షణాల్లో ధ్వంసం కావడంతో రైతు మనోవేదనకు గురయ్యారు.

### భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతుకు ఇది పెద్ద షాక్..

ఇలాంటి సంఘటనలు రైతుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయడంతో పాటు వ్యవసాయం పట్ల వారి ఆసక్తిని తగ్గిస్తాయనేది అర్థమవుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలను కాపాడటంలో ప్రభుత్వ యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని ఈ ఘటన స్పష్టం చేస్తున్నది.

### అధికారులు తక్షణమే స్పందించాలి..

రైతుకు జరిగిన నష్టంపై ఫిర్యాదు చేసిన ఘటనపైప్రభుత్వం, కారేపల్లి పోలీసులు తక్షణమే స్పందించి, నిందితులను అదుపులోకి తీసుకోవాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి అసాంఘిక శక్తులు సమాజంలో స్వేచ్ఛగా తిరగడం వల్ల భవిష్యత్తులో మరిన్ని దాడులు జరిగే అవకాశం లేకపోలేదు. నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, రైతుల శ్రమ, పెట్టుబడులను కాపాడాలని వేడుకుంటున్నారు.

## వేగంగా పెరుగుతున్న గోదావరి

### నేడు మధ్యాహ్నంకు 30 అడుగులకు చేరనున్న నీటిమట్టం

### వర్షాలు కొనసాగితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం

### అప్రమత్తమవుతున్న అధికార యంత్రాంగం

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త**

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం వేగంగా పెరుగుతుంది. గోదావరి ఏవో ప్రాంతాల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు ప్రవహిస్తుండడంతో భద్రాచలం వద్ద నీటిమట్టం వేగంగా పెరుగుతుంది. ఎగువనగల ప్రాజెక్టులన్ని



నిండుకుండలా నిండడంతో దేవో ప్రాంతానికి నీటిని విడుదల చేశారు. కాగా గోదావరి నీటిమట్టం గురువారం అర్ధరాత్రి 12 గంటలకు 20.7 అడుగులకు చేరిన గోదావరి, శుక్రవారం ఉదయం ఆరు గంటలకు 21 అడుగులకు చేరుకున్నది. అదేవిధంగా 9 గంటలకు 21. అడుగులకు చేరుకోగా మధ్యాహ్నం 12 గంటలకు 23.5 అడుగులకు చేరుకుంది. మధ్యాహ్నం మూడు గంటలకు 24. 60 అడుగులకు చేరుకోగా సాయంత్రం 6 గంటలకు 25.6 అడుగులకు చేరుకుని 3,04,405 క్యూసెక్కుల వరద నీరు దిగువ ప్రాంతానికి భద్రాచలం మీదుగా వెళుతుంది. వర్షాలు ఎడతెరిపి లేకుండా ఇదే స్థాయిలో రానున్న రోజులు కురిస్తే గోదావరి నీటిమట్టం 43 అడుగులకు చేరి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. కాగా నేడు ( శనివారం) మధ్యాహ్నంకు గోదావరి నీటిమట్టం 30 అడుగులకు పై స్థాయిలో చేరి ప్రవహిస్తుందని సంబంధిత అధికారులు అంచనాకు వస్తున్నారు. దీంతో అధికార యంత్రాంగం ఉరుకులు పరుగులు పెడుతున్నారు. నదీ పరివాహక ప్రాంతంలోని కాలనీల జాబితాలను రూపొందించారు. ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. మొదటి ప్రమాద హెచ్చరిక కు చేరువలోకి ప్రవాహం రాగానే వెంటనే పరివాహక ప్రాంత ప్రజలు పునరావాస కేంద్రాల్లోకి తరలి వెళ్లాలని సూచిస్తున్నారు. గోదావరి వద్ద బ్రిడ్జి వద్ద పోలీసులు నిషేధ ఆజ్ఞలు విధించారు. యువకులు అత్యుత్సానికి వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, జాలర్లు చేపల వేటకు వంటివి వెళ్లకూడదని పోలీసులు తెలియజేస్తున్నారు.

## హాస్పిటల్లో వైద్య సేవల తీరు పట్ల కలెక్టర్ తీవ్ర అసంతృప్తి

**నేలకొండపల్లి, జూలై 25 ప్రభాతవార్త**

నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్య సేవలు అమలు తీరు పట్ల జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. శుక్రవారం నేలకొండపల్లి లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లను ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. వార్డులకు వెళ్లి పరిశీలించారు. ఓపిలో వెయిట్ చేస్తున్న రోగుల వద్దకు వెళ్లి ఆయన పలకరించారు. ఎక్కడి నుంచి వచ్చారు, ఏమైంది అమ్మ అంటూ ఆప్యాయంగా కలెక్టర్ రోగులను పలకరించారు. అనంతరం, వైద్యులు, సిబ్బందితో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ నెలలో కేవలం రెండు కాన్పులు చేయడం పట్ల కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. హాస్పటల్లో సరిపడా వైద్యులు, సిబ్బంది, సౌకర్యాలు ఉన్నప్పటికీ ఎందుకు కాన్పులు చేయడం లేదని ఆయన వైద్యులను ప్రశ్నించారు. రక్త కణాల పరీక్షలు ఎందుకు చేయటం లేదని ఆయన అడిగారు. అసంక్రమిత వ్యాధుల రోగుల వివరాలను ఆన్లైన్లో ఎందుకు నమోదు చేయడం లేదన్నారు. హాస్పిటల్ లో 50 మందికి గాని కేవలం 33 మంది మాత్రమే ఆన్లైన్ అటెండ్ చేశారని, మిగతా వారంతా ఎందుకు వేయలేదని అని ఆయన ప్రశ్నించారు. ఆన్లైన్ హాజరు తప్పకుండా వేయాలని ఆయన ఆదేశించారు. టీకాల కార్యక్రమం 90శాతం మాత్రమే జరుగుతుందని, మిగిలిన ఐదు శాతం కూడా పూర్తి చేయాలన్నారు. హోమియో వైద్యాధికారికి హైదరాబాద్ డిప్యూటేషన్ ఎలా ఇచ్చారని, ఇక్కడ వైద్యం ఎలా, ఎవరు చేస్తారని ఆయన ప్రశ్నించారు. వెంటనే రప్పించాలని ఆయన ఆదేశించారు. సిహెచ్ సి, పిహెచ్ సి కలిసి ఉండటం వల్ల రోగులకు ఎవరు ఎక్కడ అనే విషయం తెలియటం లేదని, వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను వేరొక చోటుకు తరలించాలని జిల్లా కలెక్టర్ స్థానిక తహసీల్దారును ఆదేశించారు. ఇరువురు వైద్యాధికారులు సెలవులు ఉన్నారని తెలవటంతో వర్షాకాలం సీజన్లో సెలవులు ఎలా ఇస్తున్నారని డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ను ఫోన్లో ఆయన వివరణ అడిగారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రహరీ గోడ నిర్మాణంకు ప్రతిపాదన పంపాలని ఆయన ఆదేశించారు. తరగతి గది లోకి కలెక్టర్ వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ఇంటర్ పరీక్షలతో పాటు విద్యార్థులు ఇతర ప్రవేశ పరీక్షలకు కూడా సన్నద్ధం కావాలని ఆయన సూచించారు. పోటీ పరీక్షల్లో రాణిస్తామో లేదో అని అనుమానాలు మైండ్ నుంచి తీసివేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను వారం రోజుల్లో అందుబాటులో పెడతామని ఆయన చెప్పారు. విద్యార్థులు తమ సమయాన్ని రీలస్ చూస్తూ వృధా చేయకుండా , కాన్సెప్టులను నేర్చుకోవడంలో విద్యార్థులు శ్రద్ధ పెట్టాలని ఆయన సూచించారు. ఒత్తిడి తట్టుకున్న తర్వాతనే వజ్రం తయారవుతుందని అదే విధంగా మనకు కష్టం వచ్చినప్పుడు కుంగిపోకుండా ధైర్యంగా నిలబడితే విజయం సాధిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, నేలకొండపల్లి సిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ కే. రాజేష్ ,నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# శ్రీదేవి మృతిపై అదనపు కలెక్టర్ విచారణ

## డాక్టర్, రోగి బంధువుల నుండి వివరాలు సేకరణ

తల్లాడ, జులై 25, ప్రభాతవార్త

తల్లాడలో జ్వరంతో మృతిచెందిన కె.శ్రీదేవి మరణంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కళావతి బాయి వేర్వేరుగా విచారణ చేపట్టారు. శ్రీదేవి నాలుగు రోజుల క్రితం జ్వరం రాగా తల్లాడలో వైద్య పరీక్షల అనంతరం ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. అయితే అక్కడ వైద్యం అనంతరం మరో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతిచెందారు. కుటుంబ సభ్యులు డెంగీ వ్యాధితో మృతిచెందినట్లు తెలపగా, శుక్రవారం శ్రీజ తల్లాడలో శ్రీదేవికి అందించిన వైద్యం, రిపోర్ట్‌లను క్షుణ్ణంగా పరిశీలించి, మండల వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్‌తో సమాచారం సేకరించి ఆయన నుండి వ్రాత పూర్వకంగా నివేదిక తీసుకున్నారు. అలాగే శ్రీదేవి కుటుంబ సభ్యులను అడిగి వివరాలు సేకరించి వారి నుండి కూడా వ్రాత పూర్వకంగా నివేదిక తీసుకున్నట్లు తెలిసింది.

### డిఎం అండ్ హెచ్ఓ విచారణ..

ఈ సంఘటనపై జిల్లా వైద్యశాఖ అధికారి



డాక్టర్ కళావతి బాయి ఆసుపత్రిలో డాక్టర్‌తో పాటు సిబ్బందిని శ్రీదేవికి చేసిన వైద్యంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఖమ్మంలో శ్రీదేవి చికిత్స పొందిన నివేదికలను తీసుకురావాలని ఆమె కుటుంబ సభ్యులను ఆదేశించారు. అయితే శ్రీదేవి మరణం డెంగీ వ్యాధితో మరణించినట్లు తమ వద్ద ఆధారాలు లేవని ఆమె స్పష్టం చేశారు.

శానిటేషన్‌పై అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు..

మండల పరిధిలోని అన్నారుగూడెంలో శానిటేషన్ అస్తవ్యస్తంగా ఉందని, గత సంవత్సరం కూడా ఒకరిద్దరు డెంగీతో మృతిచెందారని ఎస్సీ కాలనీలో డ్రైన్ల పరిస్థితి దయనీయంగా ఉందని బిజేపి నాయకుడు ఆపద వెంకట రామారావు అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అయితే తల్లాడలో మహిళ మృతిచెందిన విషయంపై కూడా ఆయన ఫిర్యాదు చేయడమే కాగా తల్లాడలో ఎరువుల కొరత ఉందని, తక్షణమే మండలంలోని సమస్యలపై వినతిపత్రం రూపంలో సమర్పించారు.



### డిప్టేషన్‌లో ఉన్న డాక్టర్‌ను తల్లాడకు బదిలీ చేయండి...

మండల కేంద్రమైన తల్లాడలో ఏదాది క్రితం ఇద్దరు డాక్టర్లుగా ఉండగా అప్పట్లో ఉన్నతాధి కారులు డాక్టర్ ఎండి. అల్తాఫ్‌ను డిప్టేషన్‌పై చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డిప్టేషన్‌పై పంపగా తల్లాడలో ఒక్కరే డాక్టర్ కావడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళగా ఈ విషయంపై చర్చించి చర్య తీసుకుంటామని అన్నారు. అలాగే ఆర్ఎంపి వైద్యులు విచ్చలవిడిగా రోగులను ఖమ్మం తీసుకువెళ్ళి కమీషన్‌లు తీసుకుంటున్నారనే విషయంపై ఆమె కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే జ్వరంతో మృతిచెందిన శ్రీదేవి కూడా ప్రైవేట్ వైద్యుడిని సంప్రదించినట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, డిప్యూటి డిఎం అండ్‌హెచ్ఓ భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రైల్వే బ్రిడ్జి పై గుర్తుతెలియని వ్యక్తి మృతి

మధిర జులై 25 ప్రభాతవార్త



మధిర రైల్వే జిఆర్పి పోలీస్ స్టేషన్ పరిధిలోని మధిర మోటమర్రి రైల్వే స్టేషన్ల మధ్య వైరా నది బ్రిడ్జిపై గుర్తుతెలియని వ్యక్తి ఏదో రైలు ఢీకొని మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. సమాచారాన్ని తెలుసుకున్న జి ఆర్ పి పోలీసులు హెచ్ సి ఎస్ వేణుగోపాల్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. మృతుడుగుర్తుతెలియని వ్యక్తి వయస్సు 45 .ఎత్తు 5 .6 .నలుపు తెలుపు రంగు జుట్టు ,నలుపు రంగు కలిగి ఉన్నాడని. సదరు వ్యక్తి దగ్గర ఎలాంటి ఆధారాలు లభించలేదనీ, ఇతను ధరించిన తెలుపు రంగు టీ షర్టు పై కారు గుర్తుకే ఓటు వేద్దాం మన కందాలను గెలిపించుకుందాం పాలేరు నియోజకవర్గం అని రాసి ఉన్నదని. అతని ఎడమ మోకాలి క్రింద పాదం వరకు తెల్లటి బ్యాండేజ్ చుట్టి ఉన్నదని హెడ్ కానిస్టేబుల్ గోపాల్ రెడ్డి తెలిపారు. కేసును ఖమ్మం ఎస్ హెచ్ ఓ కే. శ్రీనివాసరావు కేసు రిజిస్టర్ చేయగా .మధిర అవుట్ పోస్ట్ హెడ్ కానిస్టేబుల్ ఎస్ వేణుగోపాల్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతున్ని ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ ద్వారా మధిర ప్రభుత్వ ఆసుపత్రి యందు శవగారానికి తరలించటం జరిగినది . మృతుని ఆచూకీ తెలిసిన వారు ఈ కింది ఫోన్ నెంబర్లకు 9848114202, 9963641484. సమాచారం అందించాలని కోరారు.

# శానిటేషన్ పనులను పర్యవేక్షించిన జిల్లా పంచాయితీ అధికారి

తల్లాడ, జులై 25, ప్రభాతవార్త

తల్లాడ మేజర్ పంచాయితీలో శానిటేషన్ కార్యక్రమాన్ని జిల్లా పంచాయితీ అధికారి ఆశా లత పరిశీలించారు. అయితే గురువారం తల్లాడలో ఓ మహిళ మృతిచెందడంతో ఆ పరిసర ప్రాంతాల్లో డిపిఓ ఎంపిఓ సురేష్‌బాబు, కార్యదర్శి కృష్ణారావుతో కలిసి శానిటేషన్ కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా రహదారికి ఇరు వైపులా అధ్వాన్నంగా ఉన్న చెత్తా చెదారాన్ని జేసిబి



సహకారంతో శుభ్రం చేయించి, అధ్వాన్నంగా నీటి తొట్టెలను ధ్వంసం చేశారు. సమీపంలోనే పందులు ఉండటంతో వాటిని నిర్మూలించమని



ఆయా యజమానులను కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కొత్త పెద్ద పుల్లయ్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల ఆందోళన



తల్లాడ, జులై 25, ప్రభాతవార్త

గత వారం రోజుల నుండి యూరియా కోసం రైతులు ఆందోళనతో ఉండగా శుక్రవారం సొసైటీ కార్యాలయానికి యూరియాతో లారీ చేరుకోగా రైతులు పరుగులు తీశారు. ఏడు గంటలకే లారీ వచ్చిందనే సమాచారం తెలుసుకున్న రైతులు వంద మందికి పైగా హాజరు కాగా 450 యూరియా బస్తాల్లో 250 బస్తాలు మిట్టపల్లి సొసైటీకి తీసుకెళ్ళేందుకు సిద్ధమవుతుండగా రైతులు యూరియాను నల్లబజార్‌కు తరలిస్తున్నారని ఆరోపిస్తూ బిజేపి నాయకుడు ఆపద వెంకట రామారావు ఆధ్వర్యంలో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కోసం రైతులు ఆందోళన చెందుతుండగా వేరే సొసైటీల్లో పుష్కలంగా వస్తుండగా పెద్ద సొసైటీ అయిన తల్లాడకు ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి ఏడి శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఏఓ ఎండి. తాజుద్దీన్, ఎస్ఐ ఎన్. వెంకట కృష్ణ సొసైటీ వద్దకు చేరుకుని ఉన్నతాధికారులతో మాట్లాడి తల్లాడలోనే యూరియా బస్తాలను రైతులకు అందజేయడంతో రైతులు శాంతించారు.

## భూ భారతి దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయాలి

కారేపల్లి జులై 25 ప్రభాతవార్త

ఇటీవల రెవిన్యూ సదస్సు లోభూ భారతి క్రింద భూ సమస్యల పరిష్కారానికి స్వీకరించిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్ సింగరేణి మండలం తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. దరఖాస్తులకు సంబంధించి భూ భారతి ఆన్లైన్ పోర్టల్ లో నోటీసుల జారీ చేయాలన్నారు. భూ భారతి పోర్టల్ నియమ నిబంధనల మేరకు దరఖాస్తులపై పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తులకు నోటీసులు జారీ, ఆన్లైన్ నమోదు ప్రక్రియ పై అదనపు కలెక్టర్, అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల తహసీల్దార్ఏ. రమేష్, అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు



## వృద్ధురాలిపై అత్యాచారయత్నం వ్యక్తిపై కేసు

బూర్గంపహాడ్, జులై 26, ప్రభాతవార్త:

భిక్షాటన చేసుకునే వృద్ధురాలిపై అత్యాచారయత్నం చేసిన వ్యక్తిపై బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది . ఈ ఘటనకు సంబంధించి ఎస్ఐ మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం 62సం. వయస్సు గల మహిళ వృత్తిభిక్షాటన చేస్తూ మణుగూరు చెందిన ఆమె భిక్షాటనకై పాల్వంచ బస్టాండ్ లో ఉండగా గత రాత్రి సుమారు 2.30 గం.,ల సమయంలో సుమారు 40 45సం.రాల వయస్సు గల ఒక వ్యక్తి పసుపు రంగు ట్రాలీ ఆటోలో వచ్చి ఆమెతో మాటలు కలిపి నన్ను ఎక్కడికి వెళ్తున్నావ్ అని అడిగి, నేను సారపాక వెళ్ళాలని చెప్పగా, సదరు వ్యక్తి తను కూడా సారపాక వైపే వెళ్తున్నా అని చెప్పి,సారపాక లో దింపుతానని చెప్పి ట్రాలీ ఆటోలో ఎక్కించుకొని.అక్కడి నుండి వస్తుండగా సారపాక పల్లె ప్రకృతి వనం దగ్గరికి వచ్చేసరికి రాత్రి సుమారు 3.15 గం.ల సమయంలో సదరు వ్యక్తి తన ట్రాలీని రోడ్డు దింపి అడవిలోకి ఆటోను ఆపి తనను అత్యాచారయత్నం చేయబోయాడని తను అరిచేసరికి అక్కడి నుంచి పారిపోయాడని బాధితురాలు ఫిర్యాదు లో పేర్కొనడంతో వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## కాంగ్రెస్ నాయకులు పరామర్శ



తల్లాడ, జులై 25, ప్రభాతవార్త

ఇటీవల మృతిచెందిన మండల పరిధిలోని నూతనకల్‌కు చెందిన కళ్యాణపు శ్రీను కుటుంబాన్ని శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, జక్కంపూడి కిషోర్, రాయల రాము, అడపా అనిల్, కటికి కిరణ్, కళ్యాణపు వెంకటయ్య, వీరబాబు ముదిరాజ్, తోట శ్రీకాంత్, కార్యకర్తలు తదితరులున్నారు.

## రాష్ట్ర వంశరాజ్ కుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా సింగం వెంకన్న

కామేపల్లి,జులై 25 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర వంశ రాజ్ కుల సంక్షేమ సంఘం ఉపాధ్య క్షులుగా కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామానికి చెందిన సింగం వెంకన్న నియమితుల య్యారు.వెంకన్నను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఇరిగిజ్జ మురళీ కృష్ణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందం పాండు శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా ఖమ్మం, వరంగల్ జిల్లాల ఇన్చార్జిగా నియమిస్తూ అదనపు బాధ్యతలు అప్పగించారు.వెంకన్న నియామకం పట్ల వంశరాజ్ కుల



సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.కాగా సంఘాభివృద్ధికి, సభ్యుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఇన్చార్జిగా నియమితులైన సింగం వెంకన్న ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.అందరి సహకారం,కృషి వల్లనే లక్ష్యం సిద్ధిస్తుంది అన్నారు.

# గిరిజన చిన్నారుల విద్యను బలోపేతానికి ఉద్దీపకం వర్క్ బుక్

**- ఐటీడీఏ పీవో రాహుల్**

*బూర్గంపహాడ్ /సారపాక ,జూలై 26, ప్రభాతవార్త:*



గిరిజన చిన్నారుల విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకొని పిల్లలు తెలుగు, ఇంగ్లీషులో రాసే పదాలు తప్పులు లేకుండా సక్రమంగా రాసేలా చర్యలు తీసుకోవాలని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఉపాధ్యాయులకు సూచించారు. బూర్గంపహాడ్ మండలంలోని సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని భాస్కర్ నగర్, రాజీవ్ నగర్ గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వయంగా ఆయనే ఉపాధ్యాయునిగా విద్యార్థుల చే బోర్డుపై అక్షరమాల వారి యొక్క తల్లిదండ్రుల పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించారు . విద్యార్థులు ను అడిగిన ప్రతి పదాలను బోర్డుపై రాయడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపిఎస్ పాఠశాలలో చదివే పిల్లల యొక్క విద్యాభ్యాసం పునాది నుండి పటిష్టంగా ఉండేలా ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని చాలా వరకు పిల్లలు అందులోని పదాలు, కూడికలు, తీసివేతలు ఇతర వస్తువుల యొక్క పేర్లు అర్థం చేసుకొని రాయగలుగుతున్నారని, అయినా ఇంగ్లీషులోని పదాలు



అక్కడక్కడ తప్పులు రాస్తున్నారని అందుకు అక్షరమాలకు సంబంధించిన అక్షరాలు పిల్లలందరూ తప్పులు లేకుండా రాసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలని, సంబంధిత ఎస్ సి ఆర్ పి ల పర్యవేక్షణ సక్రమంగా ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు ఉపాధ్యాయులు పిల్లలకు బోధిస్తున్నది లేనిది గమనించాలని, పిల్లలకు ఏ విధంగా బోధిస్తున్నది పరిశీలించాలని అన్నారు. అలాగే ఉద్దీపకం వర్క్ బుక్స్ 2 వర్క్ బుక్ ప్రతి జిపిఎస్ పాఠశాలకు పంపిణీ చేసినందున ఉపాధ్యాయులు తప్పనిసరిగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వారికి బోధించి పిల్లలందరూ చదవడం రాయడం వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఇంగ్లీషు గణితం కు సంబంధించిన ఉద్దీపకం వరకు బుక్స్ 2 లోని అంశాలు పిల్లల చేత రాయించాలని అన్నారు. భాగ్యనగర్ జిపిఎస్ పాఠశాలలో 50 మంది పిల్లలు ఉన్న అక్కడ పనిచేస్తున్న టీచర్ రాజ్యలక్ష్మి ఎంతో క్రమశిక్షణగా పిల్లలకు ఉద్దీపకం వర్క్ బుక్ లోని పదాలు అర్థమయ్యే రీతిలో బోధించి పిల్లలు వర్క్ బుక్ లోని అంశాలు తప్పులు లేకుండా బోర్డుపై రాసి వాటి అర్థాలు అనర్గళంగా చెప్పడంతో టీచర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సిఆర్పి శ్రీదేవి ఉపాధ్యాయునిలు మంగమ్మ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం సీఐ అశోక్‌కు డీఎస్పీగా పదోన్నతి

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*



దుమ్ముగూడెం సిఐగా విధులు నిర్వహిస్తున్న బొడ్డు అశోక్ కు డి.ఎస్.పి గా ఉన్నత అధికారులు పదోన్నతి కల్పించారు. 2024 ఫిబ్రవరి నెలలో దుమ్ముగూడెం సిఐగా ఆయన బదిలీపై వచ్చి విధులు నిర్వహిస్తున్నారు ఏజెన్సీలోని మావోయిస్టు కార్యకలాపాలు నిరోధించడంలో శాంతి భద్రతలు కాపాడడంలో సమర్థవంతంగా పనిచేసిన అధికారిగా గుర్తింపు పొందారు అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఎస్ఐగా సీఐగా విధులు నిర్వహించి ఉన్నతాధికారుల మన్ననలు పొంది పలు అవార్డులు సైతం పొందారు విధి నిర్వహణ పట్ల సిఐ అశోక్ అంకితభావానికి ఉన్నతాధికారులు గుర్తించారు దీంతో ప్రభుత్వం ఆయనకి డీఎస్పీగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. డీఎస్పీగా పదోన్నతి పొందిన అశోక్ ను పలువురు తోటి సిబ్బంది వివిధ రాజకీయ పార్టీ నాయకులు అభినందించారు.

# శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణం చేపట్టడం హర్షనీయం

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*



కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయాన్ని ఖమ్మం నగరం పరిసర ప్రాంతంలో చేపట్టుటకు టీటీడీ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవ పట్ల టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్య లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు పిలక నాగేందర్ రెడ్డి హర్షం ప్రకటించారు ఏపీలో అమరావతి వైజాగ్ లో రుషికొండ ప్రాంతంలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం తరహాలో ఖమ్మం నగరం పరిసర ప్రాంతంలో స్వామివారి దేవాలయ నిర్మాణానికి విశేషంగా కృషి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దేవాలయ నిర్మాణకి ఆమోదం తెలిపిన టీటీడీ చైర్మన్ బి ఆర్ కే నాయుడు కృషిపట్ల వారిని అభినందించారు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకే కాకుండా పరిసర ప్రాంత జిల్లా ప్రజలకు స్వామివారి దర్శనం జరిగేలా దేవాలయాన్ని ఖమ్మం ప్రాంతంలో నిర్మించ తలపెట్టినందుకు రెండు ప్రభుత్వాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మర్మం శంకర్ ఉదారత



**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** భద్రాచలం ఆటో యూనియన్ జెఎసి ప్రెసిడెంట్ మర్మం శంకర్ ఉదారత చాటుకున్నారు. గురువారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన శ్రీకాకుళం జిల్లా వాస్తవ్యులు తమ సామాన్లు నగదు పోగొట్టుకున్నారు. విషయం తెలుసుకున్న మర్మం శంకర్ జేఏసీ యూనియన్ సభ్యులు, ఆటో డ్రైవర్ల సహకారంతో సామాన్లను, రూ.4 వేల నగదును వెతికి పట్టుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు శంకర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

# విజయవంతమైన ఆల్ పెన్షనర్ల మానవహారం

*భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :*

భద్రాచలంలోని ఆల్ పెన్షనర్స్ కార్యాలయం నుండి ప్లకార్డులు చేబుని ఆల్ పెన్షనర్స్ జెండాలతో బ్యానర్ను ప్రదర్శిస్తూ మోటార్ సైకిల్ పై ప్రదర్శనగా ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్ చేరి అంబేద్కర్ విగ్రహం చుట్టూ మానవ హారాన్ని నిర్వహించారు.వర్షాన్ని కూడా లెక్క చేయకుండా 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు కూడా ఈ వర్షంలో తడుస్తూ తమ కోర్కెలను తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల పిఆర్సి అమలుకు ముందు ఉన్న పెన్షనర్లకు ఈ పెరుగుదల వర్తించకుండా కేంద్ర ప్రభుత్వం పెన్షన్ పెరుగుదల నిరోధక చట్టం ( ఫైనాన్స్ యాక్ట్2025) మే నెల 25న తీసుకొచ్చిందని, దీన్ని రద్దు చేయాలని దేశవ్యాప్తంగా అన్ని కేంద్రాలలో మానవహారం నిర్వహించాలని ఎన్సిసిపిఎ, టి ఏ పి ఆర్ పి ఏ, నిర్ణయించినందున ఈ మానవహారంగా ఏర్పడి మా సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. తదితర డిమాండ్స్ తో పెద్ద ఎత్తున పెన్షనర్లు నినదించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, టి ఏ పి ఆర్ పి ఏ సంఘ సభ్యులు రిటైర్డ్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ తిప్పన సిద్ధులు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం వి ఎస్



నారాయణ,సంఘం ఉపాధ్యక్షులు చంద్రసుబ్బయ్య, ఎస్ రాజబాబు,ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్,కోశాధికారి డి కృష్ణమూర్తి, తదితరులు ప్రసంగించారు. వి రంగయ్య. సత్యనారాయణ. బెల్లంకొండ హనుమంతరావు. బంధు నరసింహారావు. పి కోటేశ్వరరావు బి. నరసింహారావు ,రామరాజు, ఎన్. జగన్మోహనరావు.దుర్గాప్రసాద్, ఆర్టీసీ నాయకులు ముత్తయ్య. మురళీకృష్ణ .డి ఎస్ రెడ్డి. నాయకులు నాగరాజు .పోస్టల్ డిపార్ట్మెంట్ నాయకులు ఎన్ రామారావు .మరియు భద్రాచల దేవస్థానం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పొట్ట బత్తుల సత్యనారాయణ. ఎన్ బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయులు హక్కుల పరిరక్షణకు పోరాటంలోకి రావాలి

**- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ**

**- తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేత**

*బూర్గంపహాడ్, జూలై 26, ప్రభాతవార్త:*



ప్రతి ఆరు నెలలకు ఒక సారి డిఏ మంజూరు, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి నూతన వేతన స్కేల్స్ అమలు, ఉద్యోగ విరమణ అయిన ఉద్యోగికి పాత పెన్షన్ అమలు, వెంట వెంటనే ఆర్థిక లాభముల చెల్లింపులు లాంటి హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని, హక్కులను పరిరక్షించుకోవడానికి మిగతా ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు యూఎస్పిసి నిర్వహించే పోరాటాలలో కలిసి రావాలని నాయకులు కోరారు. యూఎస్ పి సి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే మూడు దశల పోరాట కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ కె ఆర్ కే ప్రసాద్ కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం హాజరైన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ... పోరాటాలు లేకుండా ఏ సమస్య పరిష్కారం కాదని, రాయితీలు సౌకర్యాలు ఏ ప్రభుత్వం ఆయాచితంగా ఇవ్వలేదనే వాస్తవాన్ని గుర్తించాలని అన్నారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న పాలకులు కూడా విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపడం లేదని అన్నారు. ప్రభుత్వ, గిరిజన సంక్షేమ, గురుకుల, మోడల్, సమగ్ర శిక్ష, ఎయిడెడ్ మేనేజ్మెంట్లలోని విద్యారంగ సమస్యలను అందులో పని చేస్తున్న ఉపాధ్యాయుల, సిఆర్టి ల, సిఆర్పి ల సమస్యలన్నింటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను ప్రత్యేకించి రిటైర్డ్ అయిన చనిపోయిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ అన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు మల్లెల సత్యనారాయణ, తేజావత్ రమేష్ , డి ఏ రామకృష్ణ, డి సుధాకర్, ఉమాదేవి, అరుణ కుమారి, విజయశ్రీ, స్వర్ణకుమారి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

*బూర్గంపహాడ్, జూలై 26, ప్రభాతవార్త :*

బూర్గం పహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని డిప్యూటీ జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి సైదులు శుక్రవారం సందర్శించారు. వైద్యశాలలో రికార్డులు, ల్యాబ్, ఫార్మసీని తనికి చేశారు. ఓ పిల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్ట్యా అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. అనంతరం వైద్యశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డి.డి.ఓ. స్పందన, స్థానిక వైద్యురాలు యం.లక్ష్మీ సాహితి, ఆయుర్వేదిక్ మెడికల్ అధికారి బి.జయ, హెల్త్ సూపర్వైజర్ రమణ, టి.వి.రామనరసయ్య, ల్యాబ్ టెక్నీషియన్, యం.పి.హెచ్.ఎలు, యం.ఎల్.హెచ్.పి.,లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల మహిళలకు స్థిరమైన ఉపాధి కల్పనే సంస్థ బాధ్యత

## - ఏరియా జీఎం శాలెంరాజు

రుద్రంపూర్, జూలై 25 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని జీకేవోసీ, వీకేవోసీ కోల్ మైన్ ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామాల మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు అందించడం సింగరేణి సంస్థ సామాజిక బాధ్యతా భావానికి ప్రతీక అని ఏరియా జీఎం శాలెంరాజు అన్నారు. సింగరేణి సీఎండీ బాలరాం మార్గదర్శకత్వంలో ఏరియా జీఎం షాలెం రాజు అధ్వర్యంలో చేపట్టిన తేనెటీగల పెంపకం శిక్షణా కార్యక్రమం ఒక మైలురాయిగా నిలిచింది. సీఎస్ఆర్ కార్యక్రమం కింద మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ, త్రిపుర సహకారంతో 100 మంది మహిళలు ఈ కార్యక్రమానికి దరఖాస్తు చేసుకొని, మూడు రోజుల సమగ్ర శిక్షణను విజయవంతంగా పూర్తి చెసిన సందర్బంగా శుక్రవారం ఆర్.సి.ఓ.ఏ క్లబ్ రుద్రంపూర్‌లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి జిఎం ముఖ్య అతిదిగా హజారైనారు. అనంతరం ఆయన మట్లాడుతూ.... తేనెటీగల పెంపకం - ప్రకృతి , పంటల రక్షకుడు మరియు తేనె అనేది ఆరోగ్యాన్ని కాపాడే సహజ ఆహార పదార్థం మాత్రమే కాకుండా ప్రతిరోజు మన ఆరోగ్య జీవన శైలికి ఎంతో తోడ్పడుతుందని తేనెటీగల పరాగసంపర్కం ద్వారా వ్యవసాయ పంటల దిగుబడి



పెరుగుతుందని, రైతులకు అధిక ఆదాయం లభిస్తుంది, పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో తేనెటీగల పాత్ర అనివార్యం, అందువల్ల ఈ వ్యవసాయ పద్ధతి ప్రకృతితో మమేకమయ్యే ఒక సుస్థిర మార్గం అన్నారు. అలాగే ఈ శిక్షణ ద్వారా మహిళలు, తమ ఇళ్ల వద్దే తేనెటీగల పెంపకం చేసి అదనపు ఆదాయాన్ని పొంధి ఆర్థికంగా స్వావలంబన సాధించగలరని కుటుంబాలను అభివృద్ధి చేసి, సమాజానికి మార్గదర్శకులుగా నిలవగలరని, శిక్షణా కార్యక్రమం పూర్తైన తర్వాత, అన్ని లబ్ధిదారులకు ఉచితంగా తేనెటీగల పెంపక బాక్స్ మరియు అవసరమైన కిట్ అందజేయబడుతుందని, అదనంగా ఏవైనా సందేహాలు లేదా సూచనల కోసం, మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ బృందం రెండు సంవత్సరాల పాటు నిరంతర మార్గదర్శకత్వం మరియు సాంకేతిక సహాయాన్ని అందిస్తుందని, లబ్ధిదారులకు సులభంగా సేవలు అందించడానికి మన ప్రాంతంలో వారి ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారని తేలియజేసారు. అలాగే ఈ కార్యక్రమం మహిళలకు ఉపాధి మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసం మరియు గౌరవప్రదమైన జీవన విధానాన్ని ఉపాధిని మాత్రమే కాకుండా, వారి జీవితాలను సుస్థిరత, గౌరవం మరియు ఆత్మవిశ్వాసంతో నింపుతుందని మాకు గట్టి నమ్మకం కూడా అందిస్తుంధన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, కొత్తగూడెం ఏరియా ఎస్‌వోటు జీఎం కోటి రెడ్డి, అధికారులు కె. హనా సుమలత, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డివై పిఎం జి. హరీష్, రాజ్వాలియా మాలిక్ మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ (ట్రైనర్) పాల్గొన్నారు.

# డీజీఎంతో సేఫ్టీ కమిటీ సమావేశం

రుద్రంపూర్, జూలై 25 - ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్‌లో డీజీఎం టీ. శ్రీకాంత్ ఆధ్వర్యంలో సేఫ్టీ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది, సేఫ్టీ కమిటీ సభ్యులు వర్క్ షాప్‌లో అన్ని సెక్షన్లు తిరిగి సేఫ్టీ కి సంబంధించిన పరికరాలు, క్షుణ్ణంగా పరిశీలించడమైనది, కొత్తగా ఏర్పాటు చేసిన వర్క్ షాప్ లో ఉద్యోగులకు అవసరమైన సేఫ్టీ సదుపాయాలు ముఖ్యంగా సేఫ్టీ బూట్లు క్లాత్ షూస్ ఇవ్వడం వల్ల చెమటకి చినిగిపోతున్నాయి, వాటి స్థానంలో లేదర్ షూ ఏర్పాటు చేయాలని ఉద్యోగులు కోరడమైనది, ముఖ్యంగా మ్యాన్వే ముందు షెడ్డు, వర్షం వచ్చినప్పుడు మస్టర్ చెప్పేటప్పుడు ఇబ్బంది అవుతున్నది అలాగే స్టేజ్ సగంలో ఆగిపోయింది దాన్ని త్వరగా పూర్తి చేయాలి, దీంతోపాటు పర్మనెంట్ క్యాంటీన్ ఏర్పాటు చేయాలి, వర్క్ షాప్ లో వర్షం వచ్చిందంటే నీళ్లు నిల్వ ఉంటున్నాయి, జారిపడే అవకాశాలు ఎక్కువ ఉన్నందున రోడ్ ను సరిచేసి డ్రైనేజ్ లు కట్టాలి,అన్ని సెక్షన్ల వెనుక నీళ్లు స్టోరేజ్ అవుతున్నాయి, డ్రైనేజ్ ఏర్పాటు



చేయాలనీ సేఫ్టీ కమిటీ సభ్యులు డీజీఎం కు తెలియజేయడమైనది, ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ ఇంజనీర్లు బి శంకర్,టీ.అనిల్, ఏ ఉపేందర్ బాబు, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు వై రవి, ఫోర్మెన్ ఇంచార్జ్ ఎలక్ట్రికల్, రోషన్, మెకానికల్ ఫోర్ మెన్, సేఫ్టీ కమిటీ సభ్యులు ఎస్ డి. యాకుబుద్దీన్, ఎస్ తిరుపతి, కే. కరుణాకర్, బాబుద్దిన్,గుమ్మడి మురళి, ఏ. మహేష్, సీనియర్ అసిస్టెంట్ ఏ విల్సన్, జూనియర్ అసిస్టెంట్ జాన్ కెనడి, పాల్గొన్నారు.

# సింగరేణి - కోల్ ఇండియా - నైవేలి బొగ్గు సంస్థలను రక్షించాలి

## - బీఎంఎస్ ఆందోళన కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ

కొత్తగూడెం, జూలై 25 - ప్రభాతవార్త:




కొత్తగూడెం బీఎంఎస్ భవన్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బొగ్గు పరిశ్రమల రక్షణ కోసం చేపట్టిన ఉద్యమానికి సంబంధించి ఆందోళన కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (ఏబీకేఎంఎస్) జాతీయ కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ...గతంలో 1.3 లక్షల ఉద్యోగులతో 30 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరిగితే, ప్రస్తుతం మాత్రం 39,000 ఉద్యోగులతో 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరుగుతోంది. కోల్ ఇండియాలో ఒకప్పుడు 6.5 లక్షల ఉద్యోగులు ఉండగా, ప్రస్తుతం 2 లక్షల మందితో 800 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేస్తున్నారు. ఉత్పత్తిలో పెరుగుదల స్పష్టంగా కనిపిస్తున్నా, ఉద్యోగాల్లో గణనీయమైన క్షీణత కనిపిస్తుందని పేర్కొన్నారు.శాశ్వత ఉద్యోగాల సంఖ్య తగ్గుతూ, తక్కువ వేతనం, భద్రత లేని పరిస్థితుల్లో కాంట్రాక్ట్ కార్మికులను వినియోగిస్తున్నారు. వారికి కనీస వేతనాలు (హెచ్‌పీసీ), సురక్షిత పని వాతావరణం, వైద్య సదుపాయాలు, నివాస క్వార్టర్లు లేవు. తెలంగాణ రాష్ట్రంలో గత 12 సంవత్సరాలుగా కనీస వేతన సవరణ కూడా జరగలేదు. సింగరేణిలో కోల్ ఇండియా మాదిరిగా బీశిది వేతనాలు ఇప్పటికీ అమలుకావడం



లేదు.అంతేకాదు సింగరేణిలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగింది. సంస్థ ఆర్థిక వ్యవస్థ గాడి తప్పుతోంది. ట్రాన్స్కో-జెన్కో సంస్థల నుండి బకాయిలు విపరీతంగా పెరిగాయని, గత ప్రభుత్వ హయాంలో రూ. 26,000 కోట్లు బకాయిలు ఉండగా, ప్రస్తుత ప్రభుత్వం హయాంలో ఆ మొత్తం రూ. 39,661.57 కోట్లుకి పెరిగిందన్నారు. కోల్ డ్యూస్..14,743.25 కోట్లు, పవర్ డ్యూస్ ..24,918.32 కోట్లుఇంతగా బకాయిలు పెరిగినా, ప్రస్తుత ప్రభుత్వం కనీసంగా బొగ్గు బకాయిలు కూడా చెల్లించకపోవడం వల్ల సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లిపోయింది. ఈ సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనడానికి, అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ వర్కింగ్ కమిటీ విస్తృతంగా చర్చించి, ఉద్యోగ భద్రత, బొగ్గు పరిశ్రమల భవిష్యత్తు, సాంకేతిక సామర్థ్యం పరిరక్షణ కోసం కార్మికులు మరియు ప్రజలతో కలసి ఒక ఉద్యమ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, జీవి కృష్ణా రెడ్డి, మొగిలిపాక రవి, ఊట్ల గణేష్, లీ. శ్రీనివాస్, కాసర్ల మోహన్, టీవీ. సూరి, సంఘం చందర్, డి.శామలాల్, బి.సుందర్ రావు, తి. ఠాకూర్, లీ. రాజమోళి, రంజిత్, పి. భవాని, రాజేష్, ధారావత్ నాగేశ్వర రావు, గంధం సతీష్, తి. మోహన్, ఇసాక్, ఇనపనూరి నాగేశ్వరరావు, డి.నిర్మల, రాకేష్, సత్యనారాయణ సాయి, సంతోష్, స్వాగత్, అనూష, అశ్విని, రమ, అరుణ, జయ, రవీందర్, సతీష్, రాము, రాజశేఖర్ ల, నాహిద్ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# బదిలీపై వచ్చిన ఏజెంట్‌కు సన్మానం

రుద్రంపూర్, జూలై 25 - ప్రభాతవార్త:



పీవీకే నూతన ఏజెంట్‌గా బదిలీపై నూతనంగా పీవీకే మైన్ కి వచ్చిన ఏజెంట్ రాంబారోష్ మతోను ఏఐటీయూసీ ప్రతినిధులు, గని మేనేజర్ శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పీవీకే పిట్ సెక్రటరీ హ్యుమాయన్ మాట్లాడుతూ... పీవీకే మైన్‌కి ఎంతో చరిత్ర ఉంది అని ఉత్పత్తిలో మైన్ ముందు ఉండేలా కార్మికులు అధికారులు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని అన్నారు. పీవీకే కార్మికులకు పని విషయంలోనే కాకుండా సంక్షేమ కార్యక్రమల విషయాలు సామాజిక కార్యక్రమలు చేయడంలో పీవీకే కార్మికులు ముందు ఉంటారు అని గని భవిష్యత్ కోసం ఉత్పత్తి విషయంలో ఏజెంట్ గారికి ఏఐటీయూసీ తరుపున పూర్తి సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయి అని అన్నారు. ఈ సందర్భంగా గని ఏజెంట్ రాం భరోష్ మాతో మాట్లాడుతూ... తన సర్వీస్ 25 సంవత్సరలో 22 సంవత్సరలు అండర్ గ్రౌండ్ అనుభవం ఉంది అని అండర్ గ్రౌండ్ కార్మికుల కష్టాలు ఇబ్బందులు తనకు తెలుసు అని అన్నారు కార్మికుల సంక్షేమ కోసం తన వంతు కృషి చేస్తాను అని గతంలో పని చేసిన మైన్స్ యొక్క లైఫ్ పెంచడంలో అనుభవం ఉంది ఆ అనుభవంన్ని ఉపయోగించి పీవీకే మైన్ భవిష్యత్ కోసం పని చేస్తా అని గని భవిష్యత్ కోసం ఉత్పత్తి లక్ష్యసాధన కోసం యూనియన్ సహాయ సహకారాలు ఉండాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ గట్టయ్య సెంట్రల్ ఆర్గనైజషన్ సెక్రటరీ వీరస్వామి బ్రాంచ్ ట్రెజరర్ సందబోయిన శ్రీనివాస్ పిట్ అసిస్టెంట్ సెక్రటరీ సాయి పవన్ పిట్ వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరావు వర్క్మెన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సందీప్, సతీష్, శ్రీనాద్, దీరాజ్, దాసరి శ్రీను, సేఫ్టీ కమిటీ నెంబర్ నారాయణ, ఎలక్ట్రీషియన్ రమణ, పాల్గొన్నారు.

# సిపిఐ రామవరం శాఖ బ్రాంచ్ కార్యదర్శిగా కామ్రేడ్ మర్రి గోపికృష్ణ

## - సహాయ కార్యదర్శి గా కామ్రేడ్ గుత్తుల శ్రీనివాస్



కొత్తగూడెం టౌన్, జూలై 25 - ప్రభాతవార్త:

సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాబిర్ పాషా ఆధ్వర్యంలో జరిగిన కొత్తగూడెం పట్టణ సీపీఐ పార్టీ 27వ శాఖ మహాసభలో రామవరం బ్రాంచ్ కార్యదర్శిగా మర్రి గోపికృష్ణ సహాయ కార్యదర్శిగా గుత్తుల శ్రీనివాస్ లను ఎన్నుకోబడ్డారు. విద్యార్థి దశ నుండి సుదీర్ఘంగా సీపీఐ పార్టీ లో క్రియాశీలకంగా పనిచేస్తున్న మర్రి గోపీకృష్ణను రామవరం శాఖ కార్యదర్శిగా మరియు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రజలకు నిస్వార్థ సేవలు అందిస్తున్న సీపీఐ పార్టీ నాయకులు లయన్ గుత్తుల శ్రీనివాస్ ను సహాయ కార్యదర్శిగా మహాసభలో జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాబిర్ పాషా కార్యకర్తల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కునంనేని సాంబశివరావు మాట్లాడుతూ.... భారత కమ్యునిస్టు పార్టీ కార్యకర్తలు నీతి నిబద్దత గలవారని కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా నిలబడుతూ హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ పీడిత ప్రజలకు అండగా ఉండే సీపీఐ పార్టీ లో క్రియాశీలక పదవులు పొందిన వారికి శుభాకాంక్షలు తెలుపారు. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యునిస్టు పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేస్తు ప్రజలకు నిస్వార్థ సేవ చేస్తూ ముందుకు వెళ్ళాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి సభ్యులను కూడా ప్రకటించడం జరిగింది.

# గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం ఆధ్వర్యంలో పేద విద్యార్థులు కు సహాయం



పాల్వంచ టౌన్, జూలై 25 – ప్రభాతవార్త:

గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు సహాయం అందించారు. శుక్రవారం పాల్వంచ మండల, పట్టణ ప్రాంతంలో ఉన్న మండల పరిషత్ పాఠశాల లో ఉన్న పేద విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ వారు 600 మంది విద్యార్థులు కు నోట్బుక్స్, పెన్నులు, పలకలు, బ్యాగ్స్ ను మండల విద్యాధికారి ఏ. శ్రీరామ్మూర్తి చేతుల మీదుగా కె. టి. పి. స్ ఏ కాలనీ లో ప్రారంభం అయి, వెంగళరావు కాలనీ, ప్రశాంత్ కాలనీ, సూరారం, పాండురంగ పురం, కరకవాగు పాఠశాల లో ఉన్న విద్యార్థులు కు అందచేశారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాల్వంచ మండలం ను గుర్తు ఉంచుకొని గ్రేస్ సంస్థ వారు చేస్తున్న సహాయం ని కొనియాడారు. సంస్థ అధ్యక్షుడు జాకబ్, దయ గుణం నీ, అయిన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన మాకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



ములకలపల్లి, జూలై 25 ప్రభాతవార్త :

అర్హులైన మాకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా ఇందిరమ్మ కమిటీ సభ్యులు అనర్హులను లబ్ధిదారులుగా సిఫార్సు చేస్తున్నారని మాదారం గ్రామపంచాయతీ సత్యంపేట గ్రామ గిరిజన మహిళలు శుక్రవారం వాపోయారు. ఇందిరమ్మఇండ్ల ఎంపికలో మొదటివిడతలో మా పేర్లు ఎందుకు ఎంపిక చేయలేదని అడుగగా రెండవ లిస్టులో మిమ్ములను ఎంపిక చేస్తామని చెప్పి రెండవ విడతలో కూడా మా పేర్లు ఎంపిక చేయకుండా అనర్హులను ఎంపిక చేశారన్నారు. ఎంపిక చేసిన పేర్లు ఎంక్వయిరీ పారదర్శకంగా జరపాలని, అనర్హుల పేర్లను లిస్ట్ నుంచి తొలగించి అర్హులకు ఇల్లు ఇవ్వాలని గిరిజన మహిళలు సడియం సుభద్ర, సున్నం నాగమణి, మడివి వెంకటరమణ, కట్టం వెంకటలక్ష్మి, కాకా సీత, కట్టం కుమారి, స్వప్న, బేబీలు కోరారు. ఎంక్వయిరీ ఆఫీసర్ ని వివరణ అడిగితే సరైన సమాధానం చెప్పకపోవడంతో ఎప్పటికి మాకు ఇండ్లు రావన్న ఆందోళనలో ఉండిపోయామని వాపోయారు.

# ఎడతెరిపి లేని వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ములకలపల్లి ఎస్సై కిన్నెర రాజశేఖర్**



ములకలపల్లి, జూలై 25 ప్రభాతవార్త :

ఎడతెరిపిలేకుండా విస్తారంగా వర్షాలు పడుతుండటంతో వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉందని, దీనికి ప్రజలు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని ములకలపల్లి ఎస్సై కిన్నెర రాజశేఖర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రోడ్లపైకి నీరు చేరే సమయంలో వాహనదారులు రోడ్డు దాటవద్దని, అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహించే ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. వాగులు, వంకల వద్దకు ప్రజలు చేపల వేటకు వెళ్లకూడదన్నారు. పశువుల కాపర్లు కూడా వర్షాల సమయంలో నదులు, వాగుల పరిసర ప్రాంతాల వైపు వెళ్లవద్దని, అత్యవసరం అయితే తప్ప బయటకు రాకుండా ఉండాలని సూచించారు. ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితి ఎదుర్కొంటే 100కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు సేవలు పొందాలని కోరారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఎస్సై కోరారు.

# ప్రభుత్వ ఆదేశాల మేరకు భూభారతి అమలు

**- కొత్తగూడెం ఆర్డీఓ మధు**



చండ్రుగొండ ప్రభాతవార్త :

ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగానే భూభారతి దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని కొత్తగూడెం ఆర్డీఓ మధు అన్నారు. శుక్రవారం చండ్రుగొండ రెవెన్యూ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం కార్యాలయంలో ఉన్న రికార్డులను, దరఖాస్తులను, క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హత కలిగిన వారందరికీ రేషన్ కార్డులు, మంజూరు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టంలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, డిప్యూటీ తహశీల్దార్ ఎల్ ప్రసన్న, సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన ట్రైనీ కలెక్టర్



కొత్తగూడెం, జూలై 25 – ప్రభాతవార్త:

జిల్లా ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. జయలక్ష్మి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ వి. మధువరన్‌లు సులానగర్, కొమరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు డాక్టర్ దినేష్, డాక్టర్ లోహిత, డాక్టర్ ప్రియాంకలను సందర్శించారు, మోరింగ, ఇతర ఔషధ మొక్కలపై దృష్టి సారించిన మొక్కల పెంపకం డ్రైవ్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా, ట్రైనీ కలెక్టర్, డిఎం హెచ్ఓ సమతుల్య పర్యావరణ వ్యవస్థను నిర్వహించడంలో చెట్లను నాటడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. వారు మోరింగ మొక్క యొక్క ముఖ్యమైన పోషక, ఔషధ ప్రయోజనాలను, ముఖ్యంగా హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరచడంలో, అవసరమైన పోషకాలను అందించడంలో దాని పాత్రను హైలైట్ చేశారు.ఈ హరిత చొరవలో భాగంగా ఈరోజు మొత్తం 100 ఔషధ మొక్కలను నాటినట్లు జిల్లా వైద్య అధికారులు పంచుకున్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



లక్ష్మీదేవిపల్లి, జూలై 25 – ప్రభాతవార్త:

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశల వారి పోరాటాల్లో భాగంగా వడలంలోని ఉపాధ్యాయ పోరాట కమిటీ (యూపిఎస్‌సి) ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్‌కు మెమోరాండం అందించారు. విద్య, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వ సత్వరమే పరిష్కరించాలని, జీవోనంబర్ 25ను సవరించాలని, 60 మంది విద్యార్థులు దాటితే ముగ్గురు ఉపాధ్యాయులు అనే నిబంధనను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లను వెంటనే నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.లక్ష్మా, నాగేశ్వరరావు, తావుర్యా, సత్యనారాయణ, సరియా, నర్సయ్య, సురేష్‌లు పాల్గొన్నారు.




# విద్యార్థుల నమోదుకు కృషిచేసిన ఎంఈఓ కి సన్మానం

**- విద్యాశాఖ కార్యదర్శి ప్రత్యేక ప్రశంస**

పాల్వంచ టౌన్, జూలై 25 – ప్రభాతవార్త:




పాల్వంచ పట్టణ, మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో అత్యధికంగా విద్యార్థుల నమోదుకు కృషిచేసిన పాల్వంచ ఎంఈఓ ఎ.రామమూర్తిని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగిత రాణా ఘనంగా సన్మానించి, ప్రశంస పాత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓను శుక్రవారం పలువురు అభినందనలు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పాల్వంచలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం కంటే ఎక్కువ విద్యార్థుల నమోదు జరిగిన సందర్భంగా ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల సమావేశం ఖమ్మంలో జరిగిన సందర్భంగా ఈ సన్మానం చేయడం జరిగింది. పాల్వంచ లో ప్రభుత్వపరంగా అనేక గురుకుల పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, గురుకుల పాఠశాలలు, అనేక హాస్టల్ వసతి గృహాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరగటం, బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థుల నమోదుకు చర్యలు తీసుకోవడం పట్ల ఆమె ప్రశంసించి ఘనంగా సత్కరించే ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

# రేషన్ కార్డుల పంపిణీతో కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటింది

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, జూలై 25 – ప్రభాతవార్త:



కొత్త రేషన్ కార్డుల పంపిణీతో తెలంగాణా లోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పట్ల తనకున్న చిత్తశుద్ధిని చాటి చెప్పిందని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని జగన్నాధపురంలో కొత్తగూడెం నియోజకవర్గ శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తో కలిసి లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 10 సంవత్సరాలుగా ఎలాంటి రేషన్ కార్డుల పంపిణీ జరుగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే అది సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ హయాంలోనే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నీ వర్గాల శ్రేయస్సుకై అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుతున్నదని, ప్రజలు ప్రభుత్వానికి మద్దతు తెలపాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి. ఓ. దీ.మధు, జిల్లా సివిల్ సప్లై అధికారి రుక్మిణి, తహసీల్దార్ దారా ప్రసాద్, ఎం. పి. డి. ఓ. విజయ్ భాస్కర్ రెడ్డి, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, ఆర్. ఐ లు రవి కుమార్ రెడ్డి, నళిని కుమార్, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నాయకులు వై. వెంకటేశ్వర్లు, గంధం నరసింహారావు, భూక్యా గిరి ప్రసాద్, పాషా, సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, నిమ్మల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రూ.17 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**మధిర జూలై 25 ప్రభాతవార్త :**

మధిర పట్టణం, మండలంలో పలువురికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రిమల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన రూ.17 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేజండ్ల సాయి గారి చేతుల మీదుగా అందజేశారు. మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అల్లినగరం అంబర్పేట, చిలుకూరు, దెందుకూరు, దేశినేనిపాలెం, దిడుగుపాడు, ఖాజీపురం, కంభంపాడు, మధిర, మడుపల్లి, మహాదేవపురం, మల్లవరం, మాటూరు, నిదానపురం, రొంపిమల్ల, సిద్ధినేనిగూడెం, సిరిపురం, వంగవీడు, రాయపట్నం గ్రామాలకు చెందిన 47 మంది లబ్ధిదారులకు 17 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని, రాష్ట్రంలో వైద్యం, విద్యకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పెద్దపీట వేస్తున్నారని అన్నారు, రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు భయపడవద్దని ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ విషయంలో చాలా అలసత్వం ఉండేదని సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో ..మల్లు భట్టి విక్రమార్క ఆలస్యం కాకుండా చర్యలు తీసుకున్నారన్నారు. ఎవరైనా బాధితులు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవచ్చునని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో దుంప వెంకటేశ్వర రెడ్డి, చిలువేరు బుచ్చిరామయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, వెంకటరమణ నాయక్, సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శీను, నాయకులు కర్నాటి రామారావు, ముప్వ వెంకయ్య బాబు, నిడమనూరి వంశీకృష్ణ, షేక్ జహంగీర్, తలుపుల వెంకటేశ్వర్లు, బొల్లెద్దు రాజేంద్ర, మాగం ప్రసాద్, మైలవరపు చక్రి తదితరులు పాల్గొన్నారు




## ఆళ్లపాడులో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ మహాసభ విజయవంతం

**బోనకల్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో శుక్రవారం గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ మరీదు కోటమ్మ అధ్యక్షతన విజయవంతం గా జరిగినది. ఈ మహాసభకు మండల వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ రోజురోజుకీ నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని రైతులు సహోదయంతో ఆలోచించి వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు కొంతమేర పెంచాలని, సిపిఎం పోరాట ఫలితంగా తెచ్చుకున్న గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తుందని దాన్ని అడ్డుకోవాలంటే వ్యవసాయ కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని అన్నరు. అనంతరం గ్రామనూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్ష కార్యదర్శులుగా మరీదు కోటమ్మ, బండి నాగేంద్ర లను, కమిటీ సభ్యులుగా సభ్యులుగా బండి విజయనిర్మల, సుగుణ, నాగరత్నం, పద్మ, సైదమ్మ, రేణుక, బండి నాగేశ్వరరావు లను కమిటి సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మహాసభ లో వ్యవసాయ కార్మిక సంఘం బోనకల్ మండల కమిటీ సభ్యులు కొమ్మినేని సీతారాములు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే పాయం

**అశ్వాపురం(ప్రభాతవార్త) :**




అశ్వాపురం మండల కేంద్రంలో గల రైతు వేదికలో తహశీల్దార్ మణిధర్ అధ్యక్షతన జరిగిన నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అశ్వాపురం మండలానికి చెందిన 16 మంది లబ్ధిదారులకి సీఎంఆర్ఎఫ్ చెక్కులు 25 లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్,చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసి అనంతరం 216 మందికి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల ప్రభుత్వమని, పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని తెలియజేశారు.మీ కుటుంబంలో ఆడబిడ్డకు పెళ్లి చేసి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మరియు ముఖ్యమంత్రి సహాయ నిధులను అందజేస్తుందని.ప్రతి పేదవాడు సొంతింటి కల నిజం చేసుకునేందుకు ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎటువంటి అవకతవకలకు వీలు లేకుండా పకడ్బందీగా అర్హుల ఎంపిక జరిగిందని ప్రతి పేదవాడికి సొంత ఇంటి కలను నెరవేరుస్తున్నామని ప్రస్తుతం ప్రతి పేదవాడికి సన్న బియ్యం కూడా అందిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎంపీవో ముత్యాలరావు,జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షరీఫుద్దీన్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే ఖదీర్,అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి రమేష్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బూరెడ్డి వెంకటరెడ్డి,యువజన నాయకులు గొల్లపల్లి నరేష్,లబ్ధిదారులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల అరణ్యరోధన(వేదన)

### - మార్గం లేని మామిళ్ళవాయి

**అశ్వాపురం(ప్రభాతవార్త) :**

మండలంలోని మొండికుంట ప్రధాన కూడలి నుండి సరిగ్గా 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న మారుమూల అటవీప్రాంతంలో వున్న గ్రామం మామిళ్ళవాయి.ఈ ఊరు ఏర్పడి దశాబ్దాలు దాటి శతాబ్దం కావస్తోంది.ఈ ఊరికి వెళ్లాలంటే వయా వెంకటాపురం మీదుగా వెంకటాపురం నుండి 5 కిలో మీటర్ల నాటు రోడ్డు మీద ప్రయాణం చేయాల్సిందే.చుట్టూ పొదలతో అల్లుకు పోయిన ఈ రోడ్డు మీద ఎదురెదురుగా వాహనాలు వస్తే చాలా ఇబ్బంది.ముఖ్యంగా రాత్రి పూట ప్రయాణం చాలా ప్రమాదకరం.వెంకటాపురం నుండి ఊరు చేరేవరకు 5 కిలోమీటర్ల దూరం పూర్తిగా అటవీ ప్రాంతం.మధ్యలో ఏదైనా సమస్య వచ్చి వాహనం ఆగిందంటే వారి బాధ వర్ణనాతీతం.సెల్ ఫోన్ సిగ్నల్ కూడా మార్గ మధ్యంలో కరువు.వర్షాకాలం వచ్చిందంటే ఈ రోడ్డుపై ప్రయాణం ప్రాణసంకటమే.అత్యవసర పరిస్థితుల్లో వచ్చే సర్వీసులు 108,ఫైర్ సర్వీస్ వంటివి అక్కడికి వెళ్లేలోపు జరగాల్సిన నష్టం జరిగిపోయిన దాఖలాలు ఎన్నో ఉన్నాయి.చుట్టూ గుట్టల మధ్య ఉండే ఈ ప్రాంతంలో అద్భుతమైన జలపాతం కూడా పర్యాటకులను,ప్రకృతి ప్రేమికులను ఆకర్షిస్తుంది.ప్రకృతి సోయగాలు కనువిందు చేస్తాయి.ఈ గ్రామంలో సుమారు 150 కుటుంబాలు



ఉంటాయి.మామిళ్ళవాయి పూర్తిగా రెవిన్యూ గ్రామం.2018 లో ఈ గ్రామానికి ఒక కోటి అరవై లక్షల రూపాయల నిధులతో బీటీ రహదారి మంజూరు అయ్యింది.కానీ ఇంతవరకు రకరకాల అడ్డంకుల తో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.ఇప్పటి వరకు డిల్లీ నుండి పర్యావరణ , వైల్డ్ లైఫ్ అధికారులు సుమారు 6 దఫాలుగా పర్యటించి పరిశీలించారు.వున్న రోడ్డు పైనే , దశాబ్దాలుగా వాడుతున్న రహదారిపై బీటీ రోడ్డు వేయటానికి వైల్డ్ లైఫ్ అనుమతులు,పర్యావరణ అనుమతులు రాక చివరికి 2023 వ సంవత్సరం ఈ పంచాయితీ యువకుల పోరాట ఫలితంగా వైల్డ్ లైఫ్ మరియు పర్యావరణ పరిరక్షణ అధికారులు కిలోమీటర్ కి ఒక బ్రిడ్జ్ కట్టాలని ,రహదారి ప్రక్కన ఉన్న పెద్ద పెద్ద చెట్లకు పరిహారం చెల్లించాలనే షరతుల మీద అనుమతులు ఇచ్చారని సమాచారం.కానీ ఈ రహదారికి 2018 లో మంజూరు అయిన నిధులు ఒక కోటి అరవై లక్షల రూపాయలు మాత్రమే ఇప్పుడు ఈ నష్ట పరిహారం తో పాటు నిర్మాణ వ్యయం కూడా పెరుగుతుంది కాబట్టి ఈ నిర్మాణానికి రీ ఎస్టిమేట్ తప్పనిసరి.సెంట్రల్ నుండి అనుమతులు వచ్చిన ఈ రహదారికి ప్రజా ప్రతినిధులు,అధికారులు సహాయ సహకారాలు అందించి ఏళ్ల తరబడి గోస పడుతున్న ఈ ఆదివాసీ బిడ్డల అరణ్య వేదన కు పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు.

## మధిర మున్సిపాలిటీలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమము

**మధిర జూలై 25 ప్రభాతవార్త :**




ఫ్రైడే డ్రైడే కార్యక్రమములో భాగముగా శుక్రవారం మధిర మున్సిపల్ కమిషనర్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పలు వార్డులలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమము నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న వలన డెంగ్యూ, మలేరియా మరియు టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వాడకంలో లేని కులర్లు, తొట్టిలు టైర్ల లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గోపాల్ రావు, వార్డు ఆఫీసర్ లు, మెప్మా ఆర్పీ లు, మున్సిపల్ సిబ్బంది మరియు ఆశ వర్కర్ లు, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను సందర్శించిన రాజేందర్

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ శుక్రవారం స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను సందర్శించారు. ఈ సందర్భంగ విచారణ ఖైదీలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ...




విచారణ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని తెలిపారు. ఈ సందర్భంగ జైలులో ఉన్నటువంటి ఖైదీలకు విచారించి న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని ఖైదులకు ఉచితంగా న్యాయవాదిని నియమించనున్నట్లు తెలిపారు. జైలు పరిసరాలు, ఖైదీలకు వడ్డించే ఆహారం, సదుపాయాలు,ఆరోగ్య పరిస్థితిల గురించి విచారించారు. ఖైదీలలో మార్పుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం డిస్టిక్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నడుస్తున్న శిశు గృహను సందర్శించారు. శిశువు సంరక్షణ కేంద్రంను సజావుగ నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ జె.ఉపేందర్ పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాలతో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



కారేపల్లి,జులై 25 ప్రభాతవార్త

వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆనందోత్సాహాలతో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాణాసంచాలు కాలుస్తూ అభిమానులు సందడి చేయగా, అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు అర్పించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రాంగణంలో భారీ కేక్ ని ఎమ్మెల్యే కట్ చేయగా అభిమానులు కార్యకర్తలు నాయకులు ఎమ్మెల్యేకి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. నిరుపేదలు బడుగు బలహీన వర్గాల కోసం అభ్యున్నతి కోసం వారికి చేదోడు వాదోడుగా నిలుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల,జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,పరస ట్రస్ట్ చైర్మన్‌పట్టాబి రామారావు,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి టోనీ,నాయకులు బానోతు రామ్మూర్తి నాయక్,సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు,సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,జిల్లా వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్,మాజి జెడ్పిటిసి దేవుల నాయక్,మాజీ ఎంపీటీసీ పెద్ద బోయిన ఉమా శంకర్,ఎస్టీ సెల్ అధ్యక్షులు భీముడు నాయక్,నాయకులు ఆంగోత్ మత్రూ,హీరాలాల్,వినోద్,పోలగాని శీను,మాజీ ఎంపిటిసి ఈశ్వరి నందరాజు,మండల మహిళా అధ్యక్షురాలు ఈసాల ఛాయాదేవి, సపావట్ నాగులు నాయక్ గోపాల్ నాయక్,మజీద్ పాషా,మేదరి రాజా,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అంబులెన్స్ లో వచ్చి పొలం రిజిస్ట్రేషన్ చేసిన వృద్ధుడు..

వైరా జులై 25 ప్రభువార్త:

అంబులెన్స్ లో పొలం రిజిస్ట్రేషన్ చేసేందుకు అనారోగ్యంతో ఉన్న వృద్ధుడు వైరా తహసీల్దార్ కార్యాలయంకి వచ్చిన సంఘటన చోటుచేసుకుంది. వైరా మండలం దాచాపురం గ్రామానికి చెందిన వృద్ధుడు వనమా విశ్వనాదం వైరా లోని పోస్ట్ ఆఫీస్ సమీపంలో నివాసముంటున్నారు. అయితే ఇటీవల అతని కాలు విరగటంతో అనారోగ్యంతో బాధపడుతున్నారు.తన పేరు పై అతని భార్య వనమా సరోజిని పేరు పై దాచాపురం రెవిన్యూ లో ఉన్న పొలాన్ని కుమార్తె, మనవరాలు పై రిజిస్ట్రేషన్ చేసేందుకు విశ్వనాదం అంబులెన్స్ లో వైరా తహసీల్దార్ కార్యాలయంకు వచ్చారు.తన పేరు మీద ఉన్న 7ఎకరాల 39 కుంటల పొలాన్ని తన కుమార్తె నాగమణి పేరుపై విశ్వనాదం గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేశారు. అదేవిధంగా విశ్వనాదం భార్య సరోజిని తన పేరు మీద ఉన్న కొంత పొలాన్ని మనవరాలు పై సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేశారు.రిజిస్ట్రేషన్ కు అవసరమైన వేలిముద్రలు వేసేందుకు ఆ వృద్ధుడిని వీల్ చైర్ లో కూర్చొబెట్టి తహసీల్దార్ కార్యాలయంలోకి తీసుకువచ్చారు.వైరా తహసీల్దార్ కార్యాలయానికి అంబులెన్స్ రావటంతో అక్కడ ఉన్న వారంతా కొద్దిసేపు ఏమి జరిగింది అని ఆందోళనకు గురయ్యారు.అసలు విషయం తెలిసిన తర్వాత అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనారోగ్యంతో ఉన్న విశ్వనాథం రిజిస్ట్రేషన్ చేసిన అనంతరం అక్కడినుంచి వెళ్ళిపోయారు.

### ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన కట్ల

వైరా జూలై 25 ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు మాటూరుపేట నందు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుల కోరిక మేరకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ముగ్గులు పోసి శంకుస్థాపన చేసి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా కేవలం ఒక కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు మాత్రమే ప్రజల బాగోగులు సంక్షేమాలపై దృష్టి సాధిస్తాయని గతంలో రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని ఆ తర్వాత పరిపాలించిన ప్రభుత్వం టిఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకుండా డబల్ బెడ్ రూమ్ వంకతో ప్రజలను మభ్యపెట్టిందని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి నాయకత్వంలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రామదాస్ నాయక్ నిరంతరం పేద ప్రజల కోసం తపిస్తూ వైరా మున్సిపాలిటీ పరిధిలో సుమారు 400 ఇళ్లను మంజూరు చేశారని ఇందిరమ్మ ఇల్లు అనే కార్యక్రమం నిరంతర ప్రక్రియను అని రానున్న మూడున్నర సంవత్సరాలలో నియోజకవర్గానికి పెద్ద ఎత్తున ఎమ్మెల్యే తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పానం భాస్కర్, గుత్తికొండ వీరబాబు, యామాల భాస్కర్,పాగోలు, హరీష్,గుడిమల్ల సతీష్, యామాల కిరణ్, పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

కామేపల్లి,జూలై 25 ప్రభాతవా ర్త :



కామేపల్లి తాసిల్దార్ కార్యాలయాన్ని ఖమ్మం అడిషనల్ కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా భూ భారతి అమలు, ప్రగతికి సంబంధించిన అంశాలపై రెవిన్యూ అధికారులతో సమీక్షి ంచారు.పలు సలహాలు సూచనలు చేశారు.భూ భారతి పై ప్రత్యేక దృష్టి సారించాలని తద్వారా ప్రభుత్వ ఆశయము రైతుల ఆకాంక్షలను నెరవేర్చి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, డిప్యూటీ తాసిల్దార్ రఫీ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు విజయ, సక్రు, రెవిన్యూ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

కారేపల్లి జూలై 25 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలని నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆ ప్పాయి గూడెం పంచాయతీ పరిధిలోని బి క్యా తండా సమీపంలో గల గల నూతన వెంచర్ నందు గ్రీన్ బెల్ట్ కింద కేటాయించిన ఎకరం 20 గుంటల స్థానంలో 400 మొక్కలు నాటే కార్యక్రమాన్ని. చేపట్టారు. ఎమ్మెల్యే మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా సింగరేణి మండలంలో 60 వేల మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలిపారు .మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. ప్రజలు ఇండ్లలో నాటుకునేందుకు పండ్ల మొక్కల్ని అందజేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు సూచించారు.ఈ నెల చివరనాటికి గుంతలు తవ్విన ప్రదేశాల్లో మొక్కలు నాటే కార్యక్రమం పూర్తయ్యేలా చూడాలని ఈజిఎస్ సిబ్బంది కి ఆదేశించారు.వనం మహోత్సవం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ వెంచర్ నందు పండ్ల మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పర్యావరణ ప్రతికూల పరిస్థితులు అధికమించాలంటే చెట్ల పెంపకం చేపట్టాలన్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో వాగులు పొంగుతున్నాయని అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇటీవల చీమలపాడు రహదారి మార్గంలో మండల వ్యవసాయ అధికారికి తృటిలో తప్పిన ప్రమాదాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ కారేపల్లి ఎస్సై ఈ గోపి పంచాయతీ కార్యదర్శులు గుగులోతు నెహ్రూ మూడు హరి కృష్ణవేణి నిరంజన్మద్దెల వెంకటేష్కొత్తపల్లి అనూషపెంద్ర అనిల్ కుమార్కో రామకృష్ణవి విజయకుమార్టి పవన్ కుమార్ ఎన్ వి నరసింహారావుకే మోహన్బి వెంకటేష్టీ భార్గవజి రమేష్జి నాగలక్ష్మి మ్రహెచ్ పార్వతిమండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల,జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,పరస ట్రస్ట్ చైర్మన్ పట్టాబి రామారావు, పెద్ద పోయిన ఉమాశంకర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి టోనీ, నాయకులు బానోతు రామ్మూర్తి నాయక్, సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు,సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,జిల్లా వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్,మాజి జెడ్పిటిసి దేవుల నాయక్,మాజీ ఎంపీటీసీ పెద్ద బోయిన ఉమా శంకర్,ఎస్టీ సెల్ అధ్యక్షులు భీముడు నాయక్,నాయకులు ఆంగోత్ మత్రూ, సపోవట్ నాగులు నాయక్ హీరాలాల్,వినోద్,పోలగాని శీను, మాజీ ఎంపిటిసి ఈశ్వరి నందరాజు, మండల మహిళా అధ్యక్షురాలు మీసాల ఛాయాదేవి,గోపాల్ నాయక్,మజీద్ పాషా,మేదరి రాజా,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ముఖ ద్వారం నిర్మాణానికి రూ.25 లక్షల నిధులు మంజూరు

కారేపల్లి : జూలై 25 ప్రభాతవార్త

కొత్తూరు తండా గ్రామమునందు స్వయంభు లవకుశ సమేత సీతారామచంద్ర స్వామి దేవస్థానము నకు వెళ్ళు మార్గం ముఖద్వారం నిర్మాణానికి 25 లక్షలు నిధులు మంజూరైనట్లు దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు మంజూరు చేసినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. సిజిఎఫ్ నిధుల నుండి 25 లక్షల రూపాయలను మంజూరు చేసినట్టు ఆలయ అర్చకులు రవీందర్, సురేష్ స్వామీజీలు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ల చొరవతో, మంత్రి కొండా సురేఖ ఆదేశంతో , మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## సర్జికల్ బ్లేడ్ లతో దాడి చేసి గాయపరిచిన యువకుడు అరెస్ట్

కామేపల్లి,జూలై 25 ప్రభాతవా ర్త :

సర్జికల్ బ్లేడ్ లతో దాడి చేసి గాయపరిచిన యువకు డు రెంటాల గోపి ని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించినట్లు ఎస్సై బి.సాయి కుమార్ శుక్రవారం తెలిపారు. కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామానికి చెందిన రెంటాల గోపి కి స్నేహితుడు మాలపోలు క్రాంతి ఆటో కిరాయి డబ్బులు ఇవ్వాల్సి ఉన్నది.కిరాయి డబ్బులు అడుగుతుండగా క్రాంతి తప్పించుకొని తిరుగుతుం డటంతో సర్జికల్ బ్లేడ్ తో దాడి చేసేందుకు యత్నించగా అడ్డు వెళ్లిన శ్యాంసుందర్, రాహుల్, నాగేశ్వరరావు, సాయి లను సర్జికల్ బ్లేడ్ లతో గాయపరిచి పరారయ్యాడని తెలిపారు.గాయపడిన శ్యాంసుందర్ తండ్రి నాగరత్నం ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అతనిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించినట్లు ఎస్సై సాయి కుమార్ వెల్లడించారు.

## టీబీ ముక్తి భారత్‌లో 238 మందికి పరీక్షలు



కామేపల్లి,జూలై 25 ప్రభాత వార్త :

కామేపల్లి మండలం బర్లగూడెం,గోవింద్రాల బంజర ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో జిల్లా టీబి కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు పల్లె దవా ఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వినోద్, ఎం ఎల్ హెచ్ పి సుకన్య ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి టీబి ముక్తిభారత్ అభియాన్ ప్రోగ్రాం నిర్వహించ డం జరిగినది.ఈ సందర్భంగా 60 సంవత్సరాలు పైబడిన వారికీ,షుగర్ వ్యాధిగ్రస్తులకు, టీబీ వ్యాధిగ్రస్తులకు,వారి సంబంధిత కుటుంబ సభ్యుల కు,మద్యపానం సేవించే వ్యక్తులకు,ధూమపానం సేవించే వ్యక్తులకు,ఆయాసం ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు.బర్లగూడెం గ్రామంలో 120 మందికి, గోవింద్రాల బంజర గ్రామంలో 118 మందికి తెమ్మడ స్క్రీనింగ్ పరీక్షలు చేసి స్ఫూటం శాంపిల్స్ ఖమ్మం టీబి హాస్పటల్ కు పంపించారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు,టీబి నోడల్ ఆఫీసర్ రాధాకృ ష్ణ, హెల్త్ సూపర్వైజర్ లు జె. శ్రీనివాసరావు,నరేందర్,టిబి ట్రీట్మెంట్ సూపర్వైజర్ విజయ కుమారి,హెల్త్ అసిస్టెంట్ ఎం. శ్రీనివాసరావు,మల్లికార్జునరా వు, సుధాకర్,ఎ ఎన్ ఎం లు నాగేంద్ర, తులసి,రూపమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల మదిలో వెంకటప్పయ్య చెరగని ముద్ర

కామేపల్లి,జూలై 25 ప్రభాత వార్త :

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్,మాజీ సొసైటీ చైర్మన్ గింజల వెంకటప్పయ్య 18వ,వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి స్మారక స్థూపం వద్ద వారి కుటుంబ స వెంకటప్పయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ మరణించి నేటికీ అనేక సంవత్సరాలు గడిచినప్పటికీ వారి సేవలు ప్రతి గ్రామంలో ప్రజల హృదయాలలో నిలిచే ఉన్నాయని గుర్తు చేశారు.ఈ ప్రాంత పేద ప్రజల పట్ల వారు చూపిన ప్రేమ మరువలేనిదని, అభివృద్ధితో పాటు ప్రతి పేద వాడి కష్టాల్లో తోడై ఉన్నాడని, పార్టీలకతీతంగా అందరి మన్న లు పొందారని పేర్కొన్నారు. నేటికీ మర్చిపోలేని వ్యక్తిగా పేరు పొందారని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారె డ్డి,మాజీ సర్పంచ్ మాలోత్ మున్నా నాయక్,గింజల సురేందర్ రెడ్డి,ఆలేటి కిరణ్, గింజల వీరారెడ్డి,నరేష్,వెంకటే శ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# పేదవాడి ఎన్నో ఏళ్ల కల సాకారం అయింది

**- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**

**- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

*కొత్తగూడెం, జూలై 25 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను కొత్తగూడెం క్లబ్‌లో, పాల్వంచ కనకదుర్గ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలకి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న పేదవారి కల నేడు సాకారమైంది. గత ప్రభుత్వ కాలంలో రేషన్ కార్డుల పంపిణీ ఆగిపోవడంతో పేదలు అనేక



ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ చేపట్టింది అని తెలిపారు. ఇప్పటివరకు కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో మొత్తం 4,633 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయగా 7,962 కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు జతపరచడం జరిగింది. కొత్తగూడెం మండలంలో ప్రత్యేకంగా 1,733 కొత్త కార్డులు మంజూరు కాగా, 2,188 కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు చేర్చారు. ఇంకా దాదాపు 2,000 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, 600 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని చెప్పారు. పాల్వంచ మండల పరిధిలో నూతనంగా 1727 మరియు కుటుంబ సభ్యుల వివరాలు జతపరిచినవి 3584 కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. గతంలో దొడ్డు బియ్యంతో పేదలకు ఇబ్బందిగా ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం నాణ్యతతో పాటు, వారి ఆకలిని తీర్చడమే కాక, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోంది. ఈ తరహా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టాలని కోరుతున్నాం, అని శాసనసభ్యులు అన్నారు.

కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... కొత్తగూడెం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేశాం. తక్కువ సమయంలోనే దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి, మంజూరు ప్రక్రియ చేపట్టాం. అలాగే, కుటుంబ సభ్యుల వివరాలను కూడా సమగ్రంగా నవీకరణ చేశాం, అని తెలిపారు. ప్రభుత్వం పేదవారి కోసం సరఫరా చేస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకొని వారు ఆర్థికంగా ముందుకెళ్లాలని కోరుకుంటున్నాం. ఇంకా ఎవరికైనా రేషన్ కార్డు మంజూరు కాకపోతే, వారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు. పౌరసరఫరాల శాఖ అధికారిని రుక్మిణి, సంబంధిత శాఖల అధికారులు, రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## చెక్కు బౌన్స్ కేసులో క్రిమినల్ ఆపిల్ కొట్టివేత

*కొత్తగూడెం లీగల్, జూలై 25 - ప్రభాతవార్త:*

చెక్కు బౌన్స్ కేసులో క్రిమినల్ అప్పీలు ను కొట్టివేస్తూ కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శుక్రవారం తీర్పు చెప్పారు. పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీకి చెందిన గంటిటి కృష్ణ వినాయక ఎంటర్ప్రైజెస్ తరపున పాల్వంచ కు చెందిన మిరియాల అలివేలు వద్ద ఐదు లక్షల రూపాయల రొక్కాము 2011 మార్చి 7న తీసుకొని డబ్బులు చెల్లించనందున, మిరియాల అలివేలు డిమాండ్ చేస్తుండగా 2013 అక్టోబర్ 3 న కృష్ణ తన ఖాతా నుండి రూ. 7 లక్షల రూపాయలకు చెక్కు ఇచ్చాడని అట్టి చెక్కును మిరియాల అలివేలు తన బ్యాంకు ఖాతాలో వేసుకొనగా బౌన్స్ కాగా, లాయర్ నోటీసు ఇచ్చినప్పటికిని పైకం చెల్లించనందున కోర్టులో చెక్కు బౌన్స్ కేసు దాఖలు చేసినారు. చెక్ బౌన్స్ కేసు విచారణ అనంతరము అప్పటి రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం నీలిమ 2021 ఆగస్టు 31న తీర్పు చెబుతూ గంట్రేటి కృష్ణ 14 లక్షల రూపాయలు చెల్లించాలని ఒక సంవత్సరం కారగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. అట్టి తీర్పు పై గంట్రేటి కృష్ణ కొత్తగూడెం జిల్లా కోర్టులో అప్పీల్ దాఖలు చేసుకొనగా అట్టి అప్పీల్ పై ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం కింద కోర్టు తీర్పును ఖరారు చేస్తూ ఇట్టి అప్పీల్ ను కొట్టివేస్తూ తీర్పు చెప్పారు. మిరియాల అలివేలు తరఫున లక్కినేని సత్యనారాయణ బృందం వాదించారు.

## బాబాయ్ ని గాయపరిచిన కేసులో అబ్బాయికి జైలు శిక్ష

*కొత్తగూడెం లీగల్, జూలై 25 - ప్రభాతవార్త:*

బాబాయినిగా గాయపరిచిన అబ్బాయికి కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కె. కిరణ్ కుమార్ శుక్రవారం జైలు శిక్ష విధించారు. 2022 ఫిబ్రవరి 21 న సాయంత్రం 5 గ.కు పాల్వంచ మండలం పాండంగాపురం కు చెందిన మైనేని వెంకటేశ్వరరావు తన పొలంలో నీళ్లు పెట్టుకొని ఉండగా తన పెద్దనాన్న కొడుకైన మైనేని ఉదయభాస్కర్ ప్రక్క పొలం వ్యక్తి అంతకు క్రితం వారసత్వ స్థలాల విషయంలో గొడవలు జరిగిన విషయం మనసులో పెట్టుకొని తాను ఒంటరిగా ఉన్న సమయం చూసి కర్ర తో మైనేని వెంకటేశ్వరరావు ను చంపాలని ఉద్దేశంతో , తలపై మూతిపై కాళ్లపై కొట్టినాడని తలకు బలమైన గాయాల అయ్యాయని , అన్నారప్పాడు కు చెందిన మైనేని వెంకటేశ్వరరావు కూతురు దుగ్గిని ఉష పాల్వంచ రూరల్ పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ కే. సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు. కోర్టులో 12 మంది సాక్షుల విచారణ, ఇరుపక్షాల వాదన అనంతరము మైనేని ఉదయ భాస్కర్ కు ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు ..1000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారం రాజారావు నిర్వహించగా కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్.ఐ.జి ప్రవీణ్ కుమార్ కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్ (కోర్టు డ్యూటీ ఆఫీసర్ ) పి.సి. సిగా వెంకటేశు లు సహకరించారు.

## మానవత్వం పరిమళించిన వేళ


**- వట్టిపోయిన ఆవును కొనుగోలు చేసిన జంతు ప్రేమికులు**

**- అన్నపూర్ణ గోశాలకు అప్పగింత**

*చుంచుపల్లి, జూలై 25 - ప్రభాతవార్త:*



ఇన్నిరోజులు తనకు పొలం పనుల్లో సాయపడిన పాడిపశువు వట్టిపోవడంతో పాటు ముసలిదైందనే కారణంతో యజమాని కశాయిగా మారాడు. తనకు సాయంగా ఉన్న ఆవును కటికవానికి అమ్మేందు సిద్ధపడ్డాడు. అయితే ఇది గమనించిన జంతు ప్రేమికులు ఆ వును అదే ధరకు కొనుగోలు చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఇది చూసిన వారంతా శబాష్ అంటున్నారు... మారుతున్న సమాజంలో నవమాసాలు మోసి కనీ పెంచి పిల్లల కోసమే తమ జీవితం అంటూ బ్రతికిన తల్లిదండ్రులు తీరా వృద్ధాప్యానికి వచ్చే సరికి వారి ఆలనా పాలనా ఎవరు చూస్తారనుకొని పిల్లలు వృద్ధాశ్రమాలు, రోడ్డుపై విచక్షణా రహితంగా వదిలేసి వెళ్తున్న సంఘటనలు మనం అప్పుడప్పుడు వింటున్నాం.. వార్తల్లో చూస్తుంటాం.. అయితే తనకు ఇంకా ఎందుకు పనికిరాదని అనుకొని కటికవానికి అమ్ముతున్న ఆవును వెలపెట్టి కొనుగోలు చేసి దాని సంరక్షణ బాధ్యతలు చేపట్టడం చూస్తుంటే ఇంకా మానవత్వం బతికే ఉందని చెప్పక తప్పదంటూ పలువురు చెప్తున్నారు. జిల్లా కేంద్రం సమీపంలోని విద్యానగర్‌కాలనీలో ఉన్న జుడీయో షాపింగ్ మాల్‌కు ఎదురుగా జంతు ప్రేమికులు కటారి శైలజ, దొంగల వంశీకృష్ణలు ఆవును కొనుగోలు చేశారు. వెంటనే దానిని పాల్వంచలోని అన్నపూర్ణ గోశాలకు తరలించారు. దాని ఆలనా పాలనకు ఎంత ఖర్చు అవుతుందో ఇచ్చేందుకు కూడా వారు సిద్ధమయ్యారు. ఈ విషయం తెలిసిన వారంతా ఈ ఇద్దరిని ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.






## అంగన్వాడీ కేంద్రాలలో అన్నప్రాసన కార్యక్రమం

**పాల్గొన్న కార్పొరేటర్ కన్నం వైష్ణవి**

*ఖమ్మం కార్పోరేషన్ జూలై 25 ప్రభుత వార్త*



నగర పరిధిలోని 46 డివిజన్ జూబ్లీపురలోని అంగన్ వాడి కేంద్రాలలో శుక్రవారం సామూహిక అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తుందని పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు అంగన్వాడి సిబ్బంది సహకరిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. చిన్నపిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు సంస్కారం మరియు ఆహారపు అలవాట్లు మిగతా పోషణ సంబంధిత విషయాలు నేర్పబడతాయి. కావున పిల్లలని అంగన్వాడి కేంద్రాలకు పంపడం ద్వారా వారి భవిష్యత్తు కు బంగారు మాటలు వేసినట్లు అవుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సంధ్య, హెల్పర్ జయలక్ష్మి ృ స్థానిక మహిళలు బర్మ పెంటమ్మ, మిరియాల లక్ష్మమ్మ, గొట్టిపార్తి నవ్య, సుధగాని రాధిక, బండ పుష్పావతి, షేక్ ఖాసీంబి తదితరులు పాల్గొన్నారు.

## 31 వరకు "దోస్త్ "స్పెషల్ ఫేజ్ అడ్మిషన్లు

**డిగ్రీ ప్రథమ సంవత్సరం లో చేరడానికి దోస్త్ 2025**

*ఖమ్మం విద్యా విభాగం జూలై 25, ప్రభాత వార్త:*

డిగ్రీ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియ లో భాగంగా ఈనెల 31వరకు దరఖాస్తు చేసుకోవడానికి , వెబ్ ఆప్షన్లకు ప్రత్యేక అవకాశం ఉందని ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకుని సీటు రాని వారు, గత మూడు విడతల్లో దరఖాస్తు చేయనివారు, ఈ స్పెషల్ ఫేజ్ లో చేసుకోవాలని తెలిపారు. ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు తమ కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ ఎం.డి.సలీంపాషాను సహాయ కేంద్రం లో సంప్రదించాలని పేర్కొన్నారు.

## గాయని మాలతికి జాతీయ అవార్డు2025

*ఖమ్మం కల్చరల్ జూలై 25 ప్రభాత వార్త:*



అనతికాలంలోనే గాయనిగా ప్రపంచ రికార్డులతోపాటు అనేక సంగీత విభావరుల్లో ప్రధాన గాయనిగా రాణిస్తూ కళా సేవలందిస్తున్నందుకు ఖమ్మానికి చెందిన ప్రముఖ గాయని వంజా మాలతి నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ(ఎన్డీసిఏ)జాతీయ అవార్డు2025ను అందుకున్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని త్యాగరాయ గానసభలో ఎన్డీసిఏ జాతీయ అవార్డుల ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న త్రిపుర హైకోర్ట్ జడ్జి టి అమర్ నాథ్ గౌడ్, రాష్ట్ర మాజీ మంత్రి ఎస్ వేణుగోపాలచారి, ఎన్డీసిఏ అధ్యక్ష కార్యదర్శులు బలరామకృష్ణ ,అర్జున్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కో ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ చేతుల మీదుగా ఈ అవార్డును ఆమె అందుకున్నారు. మాలతి గత ఏడాదిన్నర కిందట ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్విరామంగా 32గంటలపాటు సినీ గీతాలు ఆలపించి మూడు ప్రపంచ రికార్డులు నెలకొల్పారు. అనంతరం వంశీ రామరాజు సంస్థ ద్వారా ప్రతిష్టాత్మక వంశీ మ్యూజికల్ అవార్డు సాధించారు. వీఎంఎన్ కల్చరల్ ఆర్గనైజేషన్ ను సొంతగా స్థాపించి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విరివిగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం గోల్డెన్ స్టార్ అవార్డ్స్ ఫోరమ్ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ గా ఆమె వ్యవహరిస్తున్నారు. మాలతికి జాతీయ అవార్డు రావడం పట్ల ఖమ్మం కళా సంస్థలు, కళాకారులు హర్షం వెలిబుచ్చారు.

# ప్రజాసంక్షేమమే ప్రజాప్రభుత్వ ధ్యేయం

**- ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి**

**- మణుగూరు రేషన్‌కార్డుల పంపిణీలో పినపాక ఎమ్మెల్యే**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 25 :






ప్రజాసంక్షేమమే ప్రజాప్రభుత్వ ధ్యేయమని, ఎన్నోరకాల ప్రజాసంక్షేమ పథకాలను అన్నివర్గాల పేదప్రజలకు అందజేస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు హనుమాన్‌ఫంక్షన్‌హాలు నందు రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు మండలంలో 2912 కొత్తరేషన్‌కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగిస్తామన్నారు. పినపాక నియోజకవర్గంలో 6వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు వచ్చాయని ఇందులో నియోజకవర్గానికి 3500, మరో 1000 ఇండ్లు రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇచ్చారని, మరో 1500 మంజూరు ఇస్తామని హామీనిచ్చినట్లు ఆయన తెలిపారు. 600ఇండ్లకు సుమారు రూ.300కోట్లు రాష్ట్రప్రభుత్వం పినపాక నియోజకవర్గంలో ఖర్చుచేస్తుందన్నారు. ఏ పథకమైనా కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అర్హులైన ప్రతిఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడమే తన ధ్యేయమన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టించి శభాష్ అనిపించుకుంటానని ఆయన అన్నారు. ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్‌పార్టీకి పట్టం కడుతున్నారని, రానున్న ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌ప్రభుత్వాన్ని ఆశీర్వదించి పట్టంకట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, కమిషనర్ ప్రసాద్, సివిల్‌సప్లై డీటీ శివకుమార్, డీటీ రామారావు, ఆర్ఐ గోపి, శ్రీనీలకంఠేశ్వరస్వామి ఆలయచైర్మన్ కూచిపూడి బాబు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, తరుణ్‌రెడ్డి, సౌజన్య, గణేష్‌రెడ్డి, బల్లెం సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# డిగ్రీ అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల

**- మణుగూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య**



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 25 : ఈ నెల 25నుంచి 31వరకు డిగ్రీ అడ్మిషన్లకు నోటిఫికేషన్ వచ్చిందని, రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పిస్తున్నట్లు మణుగూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. దోస్త్ స్పెషల్‌ఫేజ్ స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన నోటిఫికేషన్ ఈ నెల 24న వచ్చిందన్నారు. డిగ్రీ అభ్యసించాలనుకుంటున్న విద్యార్థులకు ఇదే చివరి అవకాశమని ఆయన తెలిపారు. దోస్త్ రిజిస్ట్రేషన్ చేసుకొని సీటురాని విద్యార్థులు తమ గత దోస్త్ ఐడీ, పిన్‌తో స్పెషల్‌ఫేజ్‌కు అర్హులని ప్రకటించినట్లు తెలిపారు. ఇప్పటివరకు దోస్త్ రిజిస్ట్రేషన్ చేసుకోని విద్యార్థులు కూడా స్పెషల్‌ఫేజ్‌కు అర్హులని రూ.425తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కాలేజీలో సీటీ ఓటీపీతో తమ సీటు ఖరారుచేసుకున్న విద్యార్థులు స్పెషల్ ఫేజ్‌కు అర్హులుకారని తెలిపారు. విద్యార్థులు సీటు పొందడానికి ఎక్కువసంఖ్యలో వెబ్‌ఆప్షన్లు ఎంచుకోవాలని అన్నారు. స్పాట్ అడ్మిషన్లకు సంబంధించి లోకల్ నాన్‌లోకల్ విద్యార్థులు అర్హులని తెలిపారు. స్పాట్ అడ్మిషన్ల విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు అర్హులుకాదని అన్నారు. పూర్తివివరాలకు 9440556598, 8639037590 నెంబర్లలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# ఉచిత బస్సులను సడలించాలి

**- మణుగూరులో ఆటోడ్రైవర్ల భారీ ప్రదర్శన**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 25 :




రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచితబస్సు సర్వీసును సడలించాలని డిమాండ్ చేస్తూ పినపాక నియోజకవర్గ ఆటోమ్యాజిక్, ప్రైవేటు ట్యాక్సీల వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సుమారు 400మంది శుక్రవారం మణుగూరు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి ప్రజాభవన్‌ను ముట్టడించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం ఆటోడ్రైవర్లకు సంవత్సరానికి రూ.12వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ఆటోడ్రైవర్‌కు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, రూ.5లక్షల ప్రమాదభీమా ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆటోలు, ట్యాక్సీ డ్రైవర్లు పాల్గొన్నారు.

# స్ట్రక్చర్ సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 25 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సమస్యలపై ఏరియా ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీతో శుక్రవారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్‌హాలు నందు స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ సమస్యలపై ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో సమీక్షించి అనేక అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. అన్ని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన హామీనిచ్చారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసాచారి, పీవోలు లక్ష్మీపతిగౌడ్, వీరభద్రరావు, ఏజీఎం సీతారాంబాబు, డీజీఎంలు ఎస్.రమేష్, అనురాధ, మదన్‌నాయక్, శివప్రసాద్, డీవైసీఎంవో జ్యోతిర్మయి, భైరెడ్డి వెంకటేశ్వర్లు, నాగరమేష్, ఎం.మధుసూదన్, శోభన్‌బాబు, మధుబాబు, కె.శ్రీనివాస్, డీవీఎస్ఎన్.ప్రవీణ్, రామేశ్వరరావు, ప్రాతినిధ్య సంఘం నేతలు వి.కృష్ణంరాజు, ఎస్.గట్టయ్య, ఎస్.రాములు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలి

**- మణుగూరు తహశీల్దార్‌కు యూటీఎఫ్ నాయకుల వినతి**



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 25 :** రాష్ట్రప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం వెంటనే పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదలచేసి పీఆర్‌సీని అమలుచేయాలని కోరుతూ యూటీఎఫ్ ధ్వర్యంలో శుక్రవారం మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే.మీరాహుస్సేన్, కారం సీతారామయ్య, బి.ఐలయ్య, కృష్ణబాబు, విజయలక్ష్మి, నాగేశ్వరరావు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనేతరులకు మేము ఎప్పటికీ అడ్డుకాదు

**- సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలి**

**- గిరిజనేతరుల సమావేశంలో ఆదివాసీ జాతీయ నాయకుడు చందా లింగయ్య దొర**

కరకగూడెం,ప్రభాతవార్త:



ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనేతరులకు మేము ఎప్పటికీ అడ్డుగా ఉండమని వందల సంవత్సరాలుగా గిరిజనేతరులు, ఆదివాసీలు సోదరభావంతో కలిసి మెలిసి ఉంటున్నామని ఆదివాసీ జాతీయ నాయకుడు మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర అన్నారు. గురువారం రాత్రి గిరిజనేతరుల సమావేశం కరకగూడెంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన చందా లింగయ్య దొర మాట్లాడుతూ.. వందల సంవత్సరాలుగా గిరిజనేతరులు ఆదివాసీలు ఒక కుటుంబంలా కలిసి మెలిసి జీవిస్తున్నారని అటువంటి వారి మధ్యలో విభేదాలు సరికావన్నారు. ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధి చెందాలని గిరిజనేతరులు కూడా జీవించడానికి ఇళ్ళ నిర్మాణాలు చేపట్టుకోవలన్నారు. గిరిజనేతరులు చట్టాలకు మేము ఎప్పటికీ అడ్డుగా ఉండమని, ఏమైనా చిన్నపాటి సమస్యలు ఉన్నట్లయితే కూర్చొని పరిష్కరించుకోవలన్నారు. గిరిజనేతరులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చందా లింగయ్య దొరను గిరిజనేతరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి రామలింగం, చిట్టి వెంకటేశ్వర్లు, భైరిశెట్టి చిరంజీవి, రావుల సోమయ్య, సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, బుడగం రాము, శ్రీరాం చంద్రయ్య, తిప్పని క్రిష్ణరావు, నాగబండి వెంకటేశ్వర్లు, ముట్టెని ఆదినారాయణ, భైరిశెట్టి వెంకన్న, అక్బర్ ఖాన్, బూరుగడ్డ రవి, కటకం సంతోష్, పూజారి రమేష్, చిట్టి ప్రసాద్, సాయి,తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

కరకగూడెం, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు (మహాలక్ష్మి పథకం) సడలించాలని,ఆటో డ్రైవర్లకు ప్రతి ఒక్కరికి ప్రతి నెల రూ.2000 జీవన భృతి మంజూరు చేయాలని,5 లక్షల రూపాయల ప్రమాద బీమా కల్పించాలని,ప్రతి ఆటో డ్రైవర్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ కరకగూడెం ఆటో యూనియన్ మణుగూరులో నియోజకవర్గ స్థాయి నిర్వహించిన ఆటో మ్యాజిక్,ఆటో డ్రైవర్లు నిరసన ర్యాలీ పాల్గోనడం జరిగింది.



# స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి

**- బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి**



**పినపాక, ప్రభాతవార్త, జులై 25:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో జానంపేటలో స్థానిక సంస్థలపై బిజెపి ఎన్నికల కార్యచరణ గురించి మండల అధ్యక్షుడు ధూళిపూడి శివ ప్రసాద్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పటేల్ వెంకట్ నారాయణ పొనగంటి రామకృష్ణ గంప చంద్రకుమారి పాటిబండ్ల శ్రీనివాస్ పొనగంటి సతీష్ షేర్ మల్లయ్య,భూత్ స్థాయి అధ్యక్షులు పాల్గొన్నారు.

# విజయవంతంగా గడపగడపకు ఎమ్మెల్యే

## అడుగడుగునా ప్రజల నీరాజనాలు
## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ.
## కొత్త రేషన్ కార్డుల అందజేత
## ..పేదల కోసం పరితపిస్తున్న ప్రభుత్వం ఇది



**ఇల్లందు, జూలై 25, ప్రభాతవార్త:**
దశాబ్ద కాలంగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న పేదలకు ఇంటి వద్దకే అవి చేరాయి.. పేదింటి ఆడపిల్లల పెళ్లిలతో ఆర్థికంగా ఇబ్బందులు పడ్డ కుటుంబ భారాన్ని తగ్గించిన ప్రభుత్వం నేరుగా కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ చెక్కులను ఇంటి వద్దకే చేర్చాయి.. అయితే ఏ అధికారులు కూడా ఆ పేదల తలుపు తట్టలేదు.. వారి కష్టాలను దగ్గరుండి చూసిన ఓ ప్రజాప్రతినిధి నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్లాలనుకున్నాడు.. అనుకున్నదే తడవుగా ఇల్లందు పట్టణంలోని అన్ని వార్డులలో కలియతిరిగాడు.. పేదలను కలిశాడు.. వారి బాగోగులను కనుక్కొని భరోసా ఇచ్చాడు.. అతను ఎవరో కాదు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య..ఇల్లందు పట్టణంలోని 24 వార్డుల్లో పేదలకు మంజూరైన కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ చెక్కులను, కొత్త రేషన్ కార్డులను వారి ఇంటి వద్దనే శుక్రవారం అందజేశాడు. ఊహించని పరిణామానికి పేదలు ఎక్కడలేని సంతోషాన్ని వ్యక్తం చేశారు. గతంలో ఏదైనా కావాలంటే ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరిగి తిరిగి వేసారి పోయిన పరిస్థితులు ఉండేవి. కానీ దానికి భిన్నంగా ఏకంగా ఎమ్మెల్యే వారి ఇంటికి రావడంతో పట్టలేని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పేదల కుటుంబ వివరాలు, వారి సమస్యలను అడిగి తెలుసుకుని తానున్నానని భరోసా ఇచ్చారు. పేదల కోసం పరితపిస్తున్న ప్రభుత్వం: ఎమ్మెల్యే కోరం రాష్ట్ర ప్రభుత్వం నిత్యం పేదల కోసం పరితపిస్తూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నదని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలంగా కొత్త రేషన్ కార్డులను మంజూరి చేయకుండా పేదలను ముప్పు తిప్పలు పెట్టిందని



విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే పేదలకు న్యాయం జరిగిందన్నారు. ఏడదిన్నర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులను అందిస్తున్నదన్నారు. పేదల ఇళ్లలో ఆడపిల్లల పెళ్లిళ్లు జరుగుతే ఆ కుటుంబం ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతుందన్నారు. ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కళ్యాణ్ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ లక్ష రూపాయల చెక్కులను అందిస్తున్నామనీ తెలిపారు. ఇప్పటికే మహిళలకు ఉచిత ప్రయాణం బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు మంజూరు నిరంతరం కొనసాగుతుందని, పేదలు ఎవరు ఆందోళన పడద్దని ఆయన సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. నాటినుండి నేటి వరకు పేదల పక్షాన నిలబడ్డ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజాపాలన అందిస్తున్న ప్రభుత్వానికి రానున్న కాలంలో అండదండలు అందించి, ఆశీర్వదించాలని కోరారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు పూలు చల్లుతూ, ఘన స్వాగతం పలుకుతూ ప్రజలు నీరాజనాలు పట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు యదలపల్లి అనసూర్య, దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, నాయకులు దొడ్డ డానియల్, మడుగు సాంబమూర్తి, జాఫర్, బోళ్ల సూర్యం, పత్తి స్వప్న, నవీన్, వారా రవి, చిల్ల శ్రీనివాస్, గోచికొండ సత్యనారాయణ, శ్రీదేవి, ఎస్డి. జానీ, ఎస్ కే. జానీ, ఈసం నరసింహారావు, మేకల శ్యామ్ తదితరులు ఉన్నారు. సీఎం ప్రమాణ స్వీకారం రోజున పెళ్లి జరిగింది: పువ్వాకుల ఉపేంద్ర, కళ్యాణ లక్ష్మి ్మ లబ్ధిదారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత డిసెంబర్ నెలలో ప్రమాణ స్వీకారం చేసిన రోజే తన కూతురు పెళ్లి జరిగింది. అనంతరం కళ్యాణ లక్ష్మి ్మ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నాము. ఇప్పుడు లక్ష రూపాయలు చెక్కు రావడం ఆనందంగా ఉంది. కూలి పనులు చేసుకునే మాకు ప్రభుత్వ నజరానా ఎంతో ఊరటనిస్తుంది. ఎమ్మెల్యే కోరం కనకయ్య నేరుగా మా ఇంటికి వచ్చి చెక్కును అందించడం మా అదృష్టంగా భావిస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం కలకాలం నిలబడాలి. ఎమ్మెల్యేకు ఎంతో రుణపడి ఉంటాము.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఇల్లందు టౌన్, జూలై 25, ప్రభాత వార్త:**



భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడా మాట్లాడారు. ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అవసరమైన జాగ్రత్తలు . వరదలు సంభవించే ప్రాంతాలను గుర్తించి, అక్కడ నివసిస్తున్న వారిని అప్రమత్తం చేయాలని ఇప్పటికే అధికారులకు సూచించానని తెలిపారు. వరదలు వచ్చే సమయంలో కాలువలు, చెరువుల వద్దకు వెళ్లొద్దన్నారు. వాటిని దాటి దాటేందుకు ప్రయత్నం చేయొద్దని కోరారు. తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున వాటి నివారించేందుకు చర్యలు తీసుకోవాలని నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. రైతులకు అవసరమైన సూచనలు చేయాలని, తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, విద్యుత్ సరఫరా నిలిచిపోయే సందర్భాల్లో అత్యవసర సేవలకు ఆటంకాలు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులు కోరారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ

**అడ్డగూడూరు, జూలై 25 ప్రభాతవార్త:**
అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తుంగతుర్తి ఎమ్మెల్యే సామేలు అన్నారు. శుక్రవారం కేంద్రంలో ఎమ్మార్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి హాజరై లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో అర్హులైన పేదవారికి ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల, ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను అందజేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నట్లు పేర్కొన్నారు. చైర్మన్ నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ చంద్రయ్య, నాయకులు జోజీ, చీరంజీవి, సత్యనారాయణ, సైదులు, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు ఆధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలి

**ఇల్లందు, అర్బన్, జూలై 13, ప్రభాతవార్త :**
ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనం రూ 26 వీళ్ళు చెల్లించాలని టి యు సి ఐ అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న మల్లెల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 31న జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం ముందు ధర్నాను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతినెల మొదటి వారంలో జీతాలు చెల్లించాలి, 282 పనీ గంటల పెంపు జీవోను రద్దు చేయాలిని డిమాండ్ చేశారు ప్రతి కాంట్రాక్ట్ కార్మికులకు పిఎఫ్ కనీస పెన్షన్ 9,000 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇలా ఉండగా ప్రభుత్వ వైశాల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డి సి హెచ్ ఓ రవి బాబుకి వినతి పత్రం అందజేస్తూ ఈ వినతి పత్రాన్ని కలెక్టర్ కి పంపించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగాహాస్పటల్, లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల బిల్లులు, కాంట్రాక్టర్లకు గవర్నమెంట్ ప్రతినెల బిల్లు ఇవ్వకపోవడం వల్ల కార్మికులకు నెలల తరబడి జీతాలు పెండింగులో ఉంటున్నాయని అన్నారు. కార్మికులకు 15,600 రూపాయల జీతాలను ఇవ్వాలని సర్కులర్లను విడుదల చేసిందన్నారు. కానీ కార్మికులకు ఈజీవో ప్రకారం వేతనాలు రావడం లేదన్నారు. కాంట్రాక్టర్, బ్లీచింగ్ చీపుర్లు ఇతర మెటీరియల్ కు గవర్నమెంట్ బిల్లు ఇవ్వడంలేదని ఈ జీతాలలోనే కట్ చేస్తున్నారని ఇది అన్యాయం అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలోనే కనీస వేతనాలు కార్మికులకు అమలు కావడం లేదన్నారు. ఈ కార్మికుల జీతాల విషయంలో అధికారులు బాధ్యత తీసుకొని కార్మికులకు గవర్నమెంట్ ఇచ్చిన డబ్బులైన కార్మికులకు అదే విధంగా చూడాలన్నారు. కనీస వేతనాలు లేకపోవడం వల్ల కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. కనీస వేతనం కొరకు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 31న కలెక్టర్ కార్యాలయం ముందు టియుసిఐ, ధర్నాలకు పిలుపునిచ్చిందన్నారు. ఈ ధర్నాకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు సీపర్స్ సెక్యూరిటీ గార్డ్స్ పేషంట్ కేర్ తదితర రంగాల కార్మికులు హాజరై తమ హక్కుల కోసం నినదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్ రామ్ నివాస్ గారు పాల్గొనగా, సూపర్వైజర్ రమణ యూనియన్ నాయకులు మున్సిపల్ జిల్లా కార్యదర్శి వేముల గురునాథం, హాస్పటల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శి ఝూన్సీ రవి, కృష్ణవేణి సునీత, లలిత తదితరులు పాల్గొన్నారు.



# భూ పోరాటాల పురుటిగడ్డ పేట: షాబీర్‌పాషా

## నేటి నుండి పేటలో సిపిఐ జిల్లా 3వ మహాసభలు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

భూ పోరాటాల పురుటిగడ్డ అశ్వారావుపేట అని అమరుల త్యాగాలతో పునీతమైన ఈనేలలో నేటి నుండి అనగా 26,27 తేదీల్లో రెండు రోజుల పాటు సిపిఐ భద్రాద్రికొత్తగూడెం జిల్లా మహాసభలు జరుగుతాయని వీటిని పార్టీ శ్రేణులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషాపేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మహాసభలు జరగనున్న శ్రీశ్రీ ఫంక్షన్‌హాల్ వద్ద షాబీర్ పాషా మాట్లాడుతూ భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలునిర్వహించి వేలాది ఎకరాలు పేదలకు పంచిన చరిత్ర సిపిఐది అని అన్నారు.ఎన్నో ఇండ్ల కాలనీలను సిపిఐ ఆధ్వర్యంలో వెలిశాయని, ఇంకా వందలాది ఎకరాలప్రభుత్వం భూమి బినామీల పేరట ఉందని, వాటి పై త్వరలో కార్యచరణనిర్వహిస్తామన్నారు. ఈ క్రమంలో



పేటలో జరిగే మహాసభలకు సిపిఐ జాతీయకార్యదర్శి కే నారాయణ, సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎంఎల్‌సి పువ్వాడనాగేశ్వరరావు, కొత్తగూడెం ఎంఎల్ఏ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేనిసాంబశివరావు, సిపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావుతదితరులు హాజరవుతున్నారని అన్నారు. ఈ మహాసభల వేదికగా 38 అంశాలపైతీర్మాణాలు చేస్తారని చెప్పారు. ప్రధానంగా సీతారామ ప్రాజెక్టు ఈ జిల్లాలోఉన్నప్పటికీ జిల్లాకు అన్యాయం జరుగుతోందని, జిల్లాలోని ప్రతీ మండలానికిసీతారామ సాగు నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోసిపిఐ పొత్తు ఉన్నందున జిల్లాలో ప్రతీ సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లి

పరిష్కరించుకునేందుకు వీలు కలుగుతుందని, ఇందులో భాగంగా కొత్తగూడెంజిల్లాలో ఎర్త్ యూనివర్సిటీ ఏర్పాటు జరిగిందన్నారు. ఇది ప్రపంచంలోనేరెండోది అని, ప్రపంచ దేశాల నుండి చదువు కునేందుకు అనేక మంది ఇక్కడికితరలిరానున్నారని చెప్పారు. అశ్వారావుపేట కేంద్రంగా ఉద్యానవన యూనివర్సిటీ,ఆర్టిసి డిపో ఏర్పాటుతో పాటు నూతన బస్టాండున్ని నిర్మించాలని, పోలీస్ సబ్‌డివిజన్, రెవెన్యూ డివిజన్ ప్రకటించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐరాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం, నరాటి ప్రసాద్, జిల్లా నాయకులుగన్నిన రామకృష్ణ, ఉప్పుశెట్టి రాహుల్, వేల్పుల మల్లిఖార్జున రావు,అశ్వరావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్, సాయి, అజిత్,సయ్యద్ రజ్వి తదితరులు పాల్గొన్నారు.

## ఈ వరద నీటికి దారేది!

## అస్తవ్యస్తంగా మారిన రహదారి

*కారేపల్లి జులై 25ప్రభాతవార్త*

ఈ వరద నీటికి దారి లేకపోవడంతో రహదారి మార్గం పైనే వరద నీరు నిలిచిన దుస్థితి ఇది. గత మూడు రోజులుగా మండల వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో సింగరేణి మండలం మాదారం గ్రామంలో డ్రైనేజీ సక్రమంగా లేకపోవడంతో నాలుగు గృహాలు వరద నీటితో చిక్కుకున్నాయి..ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే వరదనీటిలో మునిగిపోవాల్సిందే. సంవత్సరాలు తరబడి ఇబ్బందులు పడుతున్న గ్రామపంచాయతీ మండల అధికారులు పట్టించుకోకపోవడం తో వరద నీటి సమస్య మరింత జటిలంగా మారింది.ఇటీవల ఈ ప్రాంతానికి సంబంధిత ఈ ఈ సందర్శించి పరిశీలించిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తో రోజు కుడుస్తున్న వర్షాలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇలా ఉంటే ప్రధాన రహదారి మార్గంలో రహదారుల పైకి ఇండ్ల యజమానులు రాంపులు కట్టడం ప్రధాన సమస్యగా మారింది. రహదారుల పర్యవేక్షణ గ్రామపంచాయతీ పట్టించుకోకపోవడంతో ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.ఇది చెరువు కాదు మాదారం ప్రధాన రహదారి మార్గంలో భారీ వర్షానికి రహదారిపై నుంచి పోయిన వరద నీరు. రహదారుల నిర్మాణం చేసినప్పుడు అస్తవ్యస్తంగా డ్రైనేజీలో నిర్మాణం చేపట్టడంతో స్వల్ప వర్షం వచ్చిన వరద నీటితో రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. . సింగరేణి మండలం మాదారం గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మాదారం గ్రామంలో ప్రధాన రహదారి ప్రక్కనే రెండు ఇళ్లలో భారీగా వరద నీరు ప్రవేశించింది. ఈ వరద నీరు ఎటు వెళ్లే మార్గం లేక రహదారిపైనే మూడు అడుగుల లోతు నీళ్లు నిలిచాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం మాదారం గ్రామంలో ప్రధాన రహదారి మార్గము నందు రైస్ మిల్లు సమీపంలో భారీ వరద నీరు నిండుకోవడంతో రహదారిపైనే మూడు అడుగులకు పైగా వరద నీరు చేరుకుంది . అదేవిధంగా రహదారి ప్రక్క గల గృహ యజమానులు రాంపుల్లాగా రోడ్లమీద నిర్మాణాలు చేపట్టటం ప్రధాన సమస్యల మారింది. దీంతో వాహనాలకు వరద నీరు పోవటానికి మార్గం లేకుండా పోతుంది.



ఇది ఇలా ఉంటే వరద ప్రభావంతో డ్రైనేజ్ ప్రక్కనే గల తాటి ఎర్రమ్మ ఇంట్లో మూడు అడుగులకు పైగా వరద నీరు నిండుకోవడంతో ఇల్లు పూర్తిగా జలసంద్రమైంది. ఇటీవల పంచాయతీ సిబ్బంది తాత్కాలికంగా విద్యుత్ మోటార్ తో వరద నీరు తొలగించే ప్రక్రియ చేపట్టారు. అయితే విద్యుత్తు లేకపోతే నీరు తొలగించే అవకాశం లేదు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ మార్గంలో స్వల్ప వర్షం కురిసిన రహదారిపైనే నీరు ఉంటుంది. అయితే గతంలో రహదారి నిర్మాణం చేపట్టినప్పుడు డ్రైనేజీ ఏర్పాటు లోపభూయిష్టంగా ఉండటంతో మురికి నీరు సైతం దిగువ ప్రాంతాల్లో నిలవ ఉంటుంది. ఇదే రహదారి మార్గంలో రెండు ప్రాంతాల్లో వరద నీరు రహదారిపై ఉండటంతో స్థానిక ప్రజలు వర్షం వస్తే నానా ఇబ్బందులు పడటం పరిపాటయింది. గ్రామ పంచాయతీ తాత్కాలిక పనులు చేపట్టకుండా శాశ్వతంగా వరద నీరు దిగువ ప్రాంతానికి వెళ్లేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.







## విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

*దమ్మపేట రూరల్ జులై 25 ప్రభాతవార్త*

:మండల పరిధిలోని నాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 110 మంది విద్యార్థిని, విద్యార్థులకు పది వేల రూపాయల విలువ చేసే ప్లేట్లు, గ్లాసులను లైన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి వారు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు గొగడ రమేష్ మాట్లాడుతూ తమ క్లబ్ తరఫున అనేక సేవా కార్యక్రమాలు దాతల సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థిని, విద్యార్థులందరూ ప్రభుత్వ సదుపాయాలతో బాగా చదువుకొని పాఠశాలకు గ్రామానికి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ జి .ఈ. టి. కో ఆర్డినేటర్ లయన్ మందపాటి ప్రభాకర్ రెడ్డి, చీఫ్ సర్వీస్ కోఆర్డినేటర్ లయన్ గండ్ర సోమిరెడ్డి, ప్రోగ్రాం చైర్మన్ జంగాల సత్యనారాయణ, ప్రోగ్రాం కో చైర్మన్ దొడ్డ కృష్ణయ్య, జోన్ చైర్మన్ వినుకొండ రమేష్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ వెలిది జగన్మోహన్రావు. ఎల్లిన రాఘవరావు, గూడపాటి వెంకటరావు, ఎర్రగొర్ల రాధా, పిడి శ్రీనివాసరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. జగపతి ,సీనియర్ ఉపాధ్యాయులు ఉప్పల్ రెడ్డి, శివాజీ, అప్పారావు, నాగేశ్వరావు, జ్యోతి, సుజాత, కృష్ణ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా సాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం



*దమ్మపేట,రూరల్ జూలై 25 ప్రభాతవార్త*

దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. మొదటి విడతలో మంజూరైన 30 ఇళ్ల బేస్‌మెంట్ నిర్మాణాలు ఇప్పటికే పూర్తయ్యాయి.ఈ ప్రాజెక్టులో భాగంగా, మొత్తం 30 మంది లబ్ధిదారుల ఖాతాల్లో మొదటి విడత నిధులు లక్ష రూపాయలు జమ చేయబడ్డాయి. ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సహాయంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా, మొద్దులగూడెం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్మాణాలు పూర్తి కావడంతో గ్రామంలో అనేక కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరనుంది. ఈ కార్యకామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మోరంపూడి వెంకటేశ్వరరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు వాడపల్లి రామారావు, దొడ్డ నరేష్, బొంతు రాజశేఖర్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త



## తన కూతుర్ని స్వదేశానికి తీసుకురావాలని తహశీల్దార్‌కు కొయ్యు మేరీ వినతి

*అశ్వారావుపేట రూరల్, జ్యూలై 25 ప్రభాతవార్త:*



మస్కట్‌లో ఇబ్బందులు పడుతున్న తన కతూర్ని స్వదేశానికి ప్రభుత్వం ద్వారా తీసుకురావాలని కోరుతూ బాధితురాలి తల్లి కొయ్యు మేరీ తహశీల్దార్ కువినతిపత్రం అందజేసింది. అశ్వారావుపేటకు చెందిన కొయ్యు కావ్య అనే యువతిమస్కట్‌లో బ్రతుకుతెరువు పనికోసం ఎపికి చెందిన ఓ మధ్యవర్తి మహిళ ద్వారావెళ్ళడం జరిగింది. వెళ్ళిన తరువాత అక్కడ ఇబ్బందులు పడుతూ వెట్టిచాకిరికిగురై అనారోగ్యానికి గురైనట్లు సదరు యువతి ఇటీవల ఓ వీడియో విడుదల చేసిననేపథ్యంలో అశ్వారావుపేటలో కుటుంభీకులు కావ్య ఇబ్బందులను తెలపడం జరిగింది.ఈక్రమంలో తహశీల్దార్ రామకృష్ణ యువతి ఇంటికి వెళ్ళి వివరాలుతెలుసుకున్నారు. ఈ క్రమంలో యువతి తల్లి మాట్లాడుతూ తన బిడ్డనురక్షి ంచాలని వేడుకుంటూ కన్నీటిపర్యంతమైంది. కావున నా యొక్క కుమార్తెనుప్రభుత్వ సహాయంతో తిరిగి స్వదేశానికి తీసుకురావాలని ఆమె కోరింది.

## నందిపాడు మాజీ సర్పంచ్ మృతి

*అశ్వారావుపేట రూరల్, జ్యూలై 25 ప్రభాతవార్త:*

మండలంలోని నందిపాడు పంచాయతీ సర్పంచ్‌గా రెండు దఫాలుగా సేవలందించిన ఊకేవీరాస్వామి(84) వయోభారంతో శుక్రవారం మరణించారు. సమాచారం అందుకున్న సిపిఎంపార్టీ శ్రేణులు నందిపాడు చేరుకొని వీరాస్వామి భౌతికకాయంపై పార్టీజెండాను కప్పి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలోజిల్లా కార్యదర్శి మెచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటి సభ్యులు అన్నవరపుకనకయ్య, కొక్కెరపాటి పుల్లయ్య, పిట్టల అర్జున్‌లు మాట్లాడుతూ పోడుభూములకు రక్షణగా అనేక పోరాటాలు,ఉద్యమాలు కు మార్గదర్శి గా వీరస్వామినిలిచారని, పలు బూర్జువా పార్టీలు ప్రలోభాలకు గురి చేసి పార్టీ మారాలనివత్తిడి చేసినా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి చివరి శ్వాస వరకుఎర్రజెండా నే నమ్ముకున్న వీరాస్వామి నికార్సైన మర్క్సిస్ట్ కీర్తిపొందారని అన్నారు. వీరాస్వామి రెండు దఫాలు, వీరాస్వామి తండ్రి రామయ్య ఒకదఫా, వీరాస్వామి భార్య బుల్లెమ్మ ఒక దఫా నందిపాడు సర్పంచ్‌గా పని చేసినాపార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా నీతి నిజాయితీలతో పంచాయితీ పాలన చేసారనివారి సేవలను కొనియాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.అనంతరం వీరితో పాటు వీరాస్వామి అంతిమ యాత్రలో జిల్లా కార్యదర్శి వర్గంసభ్యులు అన్నవరం సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాసరావు, మండల కార్యదర్శివర్గ సభ్యులు ముల్లగిరి గంగరాజు, కారం సూరిబాబు, చిరంజీవి,వెంకటేశ్వరరావు, కలపాల భద్రం తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గాంబిక అమ్మవారికి ప్రత్యేక పూజలు

*అశ్వారావుపేట రూరల్, జ్యూలై 25 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్నవనదుర్గాంబిక అమ్మవారికి భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు.శ్రావణమాసం మొదటి శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలునిర్వహించారు. అమ్మవారికి విశేషంగా అభిషేకాలు నిర్వహించి అలంకరించికుం కుమార్చన జరిపారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొనిఅమ్మవారిని దర్శించుకొని పూజలు జరిపి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## గరిమెళ్లపాడు నర్సరీని సందర్శించిన కలెక్టర్

*కొత్తగూడెం టౌన్, జూలై 25 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చుంచుపల్లి మండలంలోని ప్రశాంతినగర్ గ్రామపంచాయతీ గరిమెళ్ళపాడు ఆవాసంలో ఉన్న ఐటీడీఏ అనుబంధంగాల హెచ్ఎంటీసీ (హార్టికల్చర్ నర్సరీ ట్రైనింగ్ సెంటర్) ను పరిశీలించడం జరిగింది, హెచ్ఎంటీసీ కి సంబంధించిన భవనము మరియు ఉపాధి హామీలో చేపట్టిన నర్సరీలు, ఐటిడిఏ తోటలు



చూసి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. హెచ్ఎంటీసీ ఐటీడీఏ ఆధ్వర్యంలో ట్రైబల్స్ సొసైటీ ఫార్మ్ చేసి ట్రైబల్ సంక్షేమం, ఐటిడిఏ కి రెవెన్యూ వచ్చే పద్ధతిలను చేపట్టి హెచ్ఎంటీసీ గరిమెళ్లపాడుని అభివృద్ధి



చేయాలని అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. తదుపరి ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీ నందు గల బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ని సందర్శించి అక్కడ జరిగే పేరెంట్స్ మీటింగ్లో పాల్గొని పిల్లల భవిష్యత్తు కొరకు యాజమాన్యం ఎలాంటి పనులు చేయాలి పిల్లలలో నైపుణ్యం పెంచడానికి ఎలాంటి కార్యక్రమాలు చేయాలో తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ సుభాషిణి, తహసిల్దార్ పీ.కృష్ణ , స్కూల్ ప్రిన్సిపల్, ఐటిడిఏ ఎడి హార్టికల్చర్ ఉదయకుమార్, పంచాయతీ కార్యదర్శి రఘు, ఉపాధి హామీ టి.ఏ లు యశ్వంత్ మరియు కోటేశ్వరరావు పాల్గొనడం జరిగింది.

## గోధుమ వాగు బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే కూనంనేని

*కొత్తగూడెం టౌన్క్ష, జూలై 25 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ వద్ద ఉన్న గోధమ వాగు బ్రిడ్జిని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు శుక్రవారం పరిశీలించారు. బ్రిడ్జి పై భాగంలో గుంతలు ఏర్పడడం అవి అధికారులు పట్టించుకోకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పెద్దగా అయ్యి వాటిలో నీరు చేరి అవి కనబడక వాహనదారులు గుంతల్లో పడి గాయాల పాలైన సంఘటనలు ఆయన నేపథ్యం ఆయన బ్రిడ్జి పైన ఏర్పడిన గుంటలను, బ్రిడ్జిపై వర్షం నీరు ఆగుతున్న ప్రాంతాలను పరిశీలించారు. సంబంధిత అధికారులకు పిలిచి వర్షాలు తగ్గేంతవరకు తాత్కాలిక మరమ్మత్తు పనులతో గుంటలను వెంటనే పూడ్చాలని కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత దీనిపైన శాశ్వత పరిష్కార మార్గంగా నీరు నిల్వ ఉండకుండా, గుంటలు పడకుండా చర్యలు తీసుకోవాలని ఆయా విభాగాల అధికారులకు సూచించారు. దీంతో మధ్యాహ్నం నుండి తాత్కాలిక మరమ్మత్తు పనులను చేపడుతున్నారు.



## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

*లక్ష్మీదేవిపల్లి, జూలై 25 - ప్రభాతవార్త:*



ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల తక్షన పరిష్కారం కోసం దశల వారి పోరాటాల్లో భాగంగా ండలంలోని ఉపాధ్యాయ పోరాట కమిటీ (యూపీఎస్సీ) ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్కు మోమోరాండం అందించారు. విద్యా, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వ సత్వరమే పరిష్కరించాలని, జీవోనంబర్ 25ను సవరించాలని, 60 మంది విద్యార్థులు దాటితే ముగ్గురు ఉపాధ్యాయులు అనే నిబంధనను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లను వెంటనే నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.లక్ష్మా, నాగేశ్వరరావు, తావుర్యా, సత్యనారాయణ, సరియా, నర్సయ్య, సురేష్లు పాల్గొన్నారు.

## కాశీ హుస్సేన్ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలి

*కొత్తగూడెం టౌన్, జూలై 25 - ప్రభాతవార్త:*



ఇటీవల విజయవాడలో జరిగిన నేషనల్ స్టార్ ఎక్స్ లెన్సీ అవార్డును (మార్షల్ ఆర్ట్స్) లో కొత్తగూడెం కు చెందిన సీనియర్ కుంగ్ ఫూ కరాటే మాస్టర్ పెదపాటి కాశీహుస్సేన్ అందుకున్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుంగ్ ఫూ మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యు లు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కాశీ హుస్సేన్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుంగ్ ఫూ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఐ.ఆదినారాయణ మాట్లాడుతూ కాశీ హుస్సేన్ గత 35 సంవత్సరాల నుండి రాష్ట్రం పలు జిల్లాలలో మార్షల్ ఆర్ట్స్ లో ఎన్నో వేల మందికి శిక్షణ ఇస్తూ ఎంతోమంది రాష్ట్ర, జాతియ,అంతర్జాతీయ స్థాయిలలో ప్రతిభ కనబరిచి పతకాలు గెలుపొంది జీవితంలో స్థిరపడే విధంగా కృషి చేసినందుకు గాను మార్షల్ ఆర్ట్స్ లో కాశీ హుస్సేన్ సేవలను గుర్తించిన జాతీయ అవార్డు కమిటీ కాశీ హుస్సేన్ కు సినిమా హీరో భానుచందర్ చేతుల మీదుగా అవార్డును అందుకోవడం హర్షించదగ్గ విషయం కాశీ హు స్సేన్ ఇలాగే మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ కొనసాగిస్తూ మరిన్ని పేరు ప్రఖ్యాతు లు ,అవార్డు సాధించాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సలహాదారు :దస్తగిరి , గౌరవ అధ్యక్షులు: కే .శ్రీనివాస , వర్కింగ్ ప్రెసిడెంట్: వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు: సుబ్రహ్మణ్యం, మల్లికార్జున్ , రాజా , ట్రెజరర్: కే.రాజు కోచ్ లు పలువురు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.



## యూరియాను అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు

### -జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు

*గార్ల,జూలై25,ప్రభాతవార్త:*



యూరియాను అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ అద్వైత్కుమార్సింగ్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల్లో ఉన్న ఫర్టిలైజర్స్, సీడ్స్, ఎరువుల దుకాణాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఎరువుల దుకాణాల్లో ఉన్న స్టాక్ వివరాలు, ఆన్లైన్ నమోదు, రిజిస్టర్లను తనిఖీ చేశారు. స్టాకు అందుబాటులో ఉన్నా పంపిణీ చేయకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత సీజన్లో యూరియా జిల్లాలో అందుబాటులోఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఫర్టిలైజర్ దుకాణాల నుండి కొనుగోలు చేసిన యూరియా ఫర్టిలైజర్స్కి ప్రతి బస్తాకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు. కల్తీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలన్నారు. ఆయన వెంట వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## టిబి ముక్తభారత్ అభియాన్ మెడికల్ క్యాంపు

*మహబూబాబాద్ టౌన్,జూలై25,ప్రభాతవార్త:*




జిల్లాలోని మొగిలిచెర్ల పల్లె దవాకాన ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ టిబి ముక్తభారత్ అభియాన్ మెడికల్ క్యాంపును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15రోజుల కంటే ఎక్కువ దగ్గు, జ్వరం, బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఉన్న వారి నుండి పరీక్షకోసం తెమడ తీసుకోవడం జరిగిందన్నారు. వారిని 102వాహనంలో జిల్లా ఆసుపత్రికి పంపించి చెస్ట్ ఎక్సరే తీయించడం జరిగిందని, వారికి బీపీ, షుగర్, హెచ్ఐవి స్క్రీనింగ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బలపాల వైద్యాధికారి స్రవంతి, మొగిలిచెర్ల పల్లెదవాఖాన డాక్టర్ కరుణాకర్, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పందిపంపు వాగు బ్రిడ్జిపై చెత్త తొలగింపు

*బయ్యారం,జూలై25,ప్రభాతవార్త:*



గత మూడు రోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు పందిపంపుల వాగు, మసివాగులు ప్రమాద సూచికను దాటి ప్రవహిస్తున్నాయి. పందిపంపుల వాగు అల్లిగూడెం వద్ద బ్రిడ్జి క్రింద చెత్త చెదారం నీటి ప్రవాహానికి అడ్డుగా ఉండడంతో వరద నీరు పొటెత్తి బ్రిడ్జిపై నుండి వెళ్తుండడంతో విషయం తెలుసుకున్న తహశీల్దారు నాగరాజు శుక్రవారం సంఘటన ప్రాంతాన్ని సందర్శించి జెసిబి సహాయంతో చెత్తను తొలగింపజేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు ప్రమాదరకరంగా పొంగి ప్రవహిస్తున్నాయని అత్యవసరమైతే తప్పా ప్రజలు బయటకు రావొద్దని, చేపల వేటకు వెళ్లకూడదని, విద్యుత్ స్థంభాలకు తాకవద్దని సూచించారు.

# మేము రాము బాబోయ్ పెనుబల్లికి...

**పెనుబల్లి, జూలై 23, (ప్రభాతవార్త):**

పెనుబల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో ఇటీవల అకస్మాత్తుగా బదిలీ అయిన ఇద్దరు గిర్దావర్ల స్థానంలో కొత్త వారిని నియమించడానికి జిల్లా అధికార యంత్రాంగం తలలు పట్టుకుంటుంది. బదిలీ అయిన ఇద్దరు గిర్దావర్ల స్థానంలో నాలుగు రోజుల క్రితమే గిర్దావర్లు రావాల్సి ఉండగా పెనుబల్లి మండలం అనే సరికి ఎవరికి వారే మేము రాము బాబోయ్ పెనుబల్లికి .. అంటూ ప్రాథమిక స్థాయిలోనే ఎవరికి వారు తమ పలుకుబడిని ఉపయోగించి పెనుబల్లికి రాకుండా ఉండేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. దీంతో గత వారం రోజులుగా మండల తహశీల్దార్ కార్యాలయంలో ఇద్దరు గిర్దావర్లు లేకపోవడంతో అనేక ప్రజా సమస్యలతో ప్రజలు నానా ఇబ్బందులకు గురౌతున్నారు. మండల ప్రజలకు ఎటువంటి ధృవీకరణ పత్రం కావాలన్నా, ప్రాథమిక స్థాయిలో విచారణ జరిపి ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాల్సిన వారు లేక పోవడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురౌతున్నారు. పెనుబల్లి మండలం అంటే భయపడటానికి కారణమేమిటో అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒక్క తహశీల్దార్ కార్యాలయమే కాదు ఐకెపి సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది ఇలా అనేక కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్లో కొత్తవారు పెనుబల్లి రావడానికి సుముఖత చూపించకపోవడం చర్చనీయాంశంగా




మారింది. దీనికి కారణం ఆ కార్యాలయాల్లోని ఉన్నతాధికారులు మితిమీరిన జోక్యమా..? లేక అధికార పార్టీ నాయకుల ఒత్తిడా..? అనేది చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనా తహశీల్దార్ కార్యాలయంలో ఇప్పటికే అనేక పోస్టులు ఖాళీగా ఉండటమే గాకుండా నిత్యం ప్రజలకవసరమైన ఇద్దరు గిర్దావర్లు కూడా లేకపోవడంతో అనేక సమస్యలు సమస్యలుగానే మిగిలిపోతున్నాయి. జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికైనా పెనుబల్లి మండల తహశీల్దార్ వారి కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఇద్దరు గిర్దావర్లను, డిప్యూటి తహశీల్దార్లు, కంప్యూటర్ ఆపరేటర్లను వెంటనే నియమించి మండల ప్రజలకు సేవలందించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఐజెయు ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులకు ఘనంగా సన్మానం

**కల్లూరు, జూలై 25, (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టియుజెయుఐజెయు) ఖమ్మం జిల్లా కార్యవర్గ నూతన కమిటీ సభ్యులుగా ఎన్నికైన కల్లూరు సీనియర్ రిపోర్టర్లు ఎండి మునాఫ్ ఉబ్బన బాబురావు లను ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు, కల్లూరు మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు శుక్రవారం వారి స్వగృహంలో శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సేవలో గడిపే పాత్రికేయులకు వృత్తిపరమైన సమస్యలు సవాళ్లు ఎన్నో ఎదురవుతున్న వాటిని ఎదుర్కొంటూ ఎక్కువ సమయం ప్రజా సేవలోనే ఉండే పాత్రికేయ మిత్రులకు వెన్ను దన్నుగా ఉంటానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలపై త్వరలోనే



పరిష్కారానికై కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల సిపిఐ పార్టీ కార్యదర్శి దామాల దయాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాకూబ్ అలీ, బాల నాగేశ్వరరావు, బజ్జీల మురళి, కుంచాల గురవయ్య, ఉబ్బన దేవదాస్, ఉబ్బన రాంబాబు, బొల్లె పోగు రవి, గుండ్ల రవీంద్ర, ఎస్.కె ఖలీద్, కాంగ్రెస్ నాయకులు, పాల్గొని అభినందించారు.

# పాత కాంగ్రెస్ నాయకుడికి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో పెద్ద పీట

**కల్లూరు, జూలై 25, (ప్రభాతవార్త):**

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో పేరువంచ గ్రామ కమిటీ ని పేరువంచ గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కీసర రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పాశం శ్రీను, సెక్రటరీగా మంచాల మాధవరావు, జనరల్ సెక్రటరీగా ఉబ్బన అశోక్ తో పాటు గ్రామం నుండి 24 మంది కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

# తూరుబాక కల్వర్టు వద్ద ఇసుక లారీలు నడవద్దని ధర్నా

## - సిఐ అశోక్ హామీ మేరకు ఆందోళన విరమింపు

**దుమ్ముగూడెం (ప్రభాతవార్త) :**

దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామం కల్వర్టు రోడ్డుపై అత్యధిక లోడుతో ఇసుక లారీలు తిరగవద్దని తూరుబాక గ్రామవాసులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... రోజుకు 100 నుంచి 200ల ఇసుక లారీలు రోజు తిరుగుతున్నాయని, దీని ప్రభావం వల్ల అక్కడ ఉన్న రోడ్డు, చిత్తడి చిత్తడి అయిపోయి బాగా డామేజ్ అయిపోయిందని, ఈ లారీలు తిరగడం వల్ల కనీసం అంబులెన్స్ రావడానికి కూడా మార్గం సరిగ్గా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న దుమ్ముగూడెం సీఐ బి. అశోక్ సంఘటన ప్రదేశానికి చేరుకుని



పరిమితికి మించి ఇసుక లారీలు తిరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళనకారులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి పృధ్వి, నిమ్మగడ్డ శ్రీనివాస్, చంచల కృష్ణ, తుంకు సాగర్, సాగర్, వాగే వెంకటేశ్వరరావు, తూరుబాక సర్పంచ్ భూక్య చందు, బానోతు నగేష్, జక్కుల శరత్ ,మోతుకూరి సాయిబాబు, మోతుకూరి వినోద్, గుమ్మడి అనిల్ మరియు తూరుబాక యూత్ తదితరులు పాల్గొన్నారు.

# తురుబాక బ్రిడ్జి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే డా. తెల్లం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలం,తురుబాక గ్రామంలో బ్రిడ్జి నిర్మాణ పనులను మరియు తాత్కాలిక రోడ్ కుంగిపోయిందని సోషల్ మీడియా లో వచ్చిన సందర్భంగా స్పందించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంబంధిత రోడ్ కాంట్రాక్టర్ తో మాట్లాడి మరమత్తు పనులను దగ్గర ఉండి పనులను చేపించారు. ఈ కార్యక్రమంలో



మండల కాంగ్రెస్ నాయకులు బొల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

**దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :**

ఈ నెల 26, 27 తేదీల్లో అశ్వరావుపేట లోని శ్రీ. శ్రీ. ఫంక్షన్ హాల్ లో జరుగు సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్, మండల కార్యదర్శి బొల్లోజు వేణు పిలుపునిచ్చారు. శుక్రవారం నరసాపురం గ్రామంలో కాక. వెంకటేశ్వర్లు అధ్యక్ష తన. ఈ సమావేశం జరిగింది. పోరాటాల ప్రాంతం ఏజెన్సీ గ్రామాలకు కేంద్రమైన అశ్వరావుపేట లోని జిల్లా 3వ మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ సభకు పార్టీ శ్రేణులు కార్యకర్తలు ప్రజాసంఘాల బాధ్యులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా మహాసభలో భవిష్యత్తు ఉద్యమాల రూపకల్పన జిల్లా అభివృద్ధి సాధన రానున్న ముందు రోజుల్లో పోరాటాల కార్యచరణ నిర్ణయిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్ పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## ఓపెన్ స్కూల్ గోడ పత్రికలు ఆవిష్కరణ

**కల్లూరు, జూలై 25, (ప్రభాతవార్త):**



కల్లూరు లోని తహసీల్దార్ కార్యాలయంలో ఓపెన్ టెన్త్ ఇంటర్ గోడపత్రికలను తహసీల్దార్ పులి సాంబశివుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల చదువులు మధ్యలో మానేసిన వారు 14 సంవత్సరాలు ఉన్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, సర్టిఫికెట్ రెగ్యులర్ వాటితో సమానం అని తెలిపారు. విజ్ఞాన్ స్కూల్ కోఆర్డినేటర్లు ఎస్కే ఇస్మాయిల్, పుల్లారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.కె నాజీ ,యు. పుల్లారావు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో 50 మిల్లీమీటర్ల వర్షపాతం...

### - సింగరేణిలో నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తి...

### - 86 వేల టన్నుల బొగ్గు,4.60 లక్షల క్యూ మీ, ఓబికి అంతరాయం...

**సత్తుపల్లి జూలై 25 (ప్రభాతవార్త) :**



బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణిప్రభావం మూలంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు సత్తుపల్లి లోని జలగం వెంగళరావు, కిష్టారం, ఓపెన్ కాస్ట్ ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. గురు, శుక్రవారాలు, రెండు రోజులు పాటు కురిసిన వర్షాలకు సత్తుపల్లిలో 50 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ వర్షాల ప్రభావం వల్ల సత్తుపల్లి జెవిఆర్ ఓపెన్ కాస్ట్ లో ప్రతిరోజు 35వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుండగా, ఓవర్ బర్డ న్ ఓబి ప్రతిరోజు లక్ష 70 వేల క్యూబిక్ మీటర్ల ఓబికి ఈ వర్షం వల్ల ఓసి లోకి నీరు చేరటంతో తీవ్ర అంతరాయం ఏర్పడింది. కిష్టారం ఓపెన్ కాస్ట్ లో ప్రతిరోజు 8 వేలు టన్నులు బొగ్గు ఉత్పత్తి అవుతుండగా, ఓవర్ బర్డెన్ ఓబి 60 వేల క్యూ మీ మీటర్లు కు గనిలో వర్షపు నీరు చేరటంతో తీవ్ర అంతరాయం ఏర్పడింది. రెండు రోజులు పాటు కురిసిన ఈ వర్షాలకు జెవిఆర్ఓసిలో, కిష్టారం ఓపెన్ కాస్టు గనులలో 86 వేల టన్నుల బొగ్గుకు, 4, లక్షల60, వేల క్యూబెక్కు మీటర్లు ఓబి కి తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఓపెన్ కాస్ట్ లో బొగ్గు రవాణా చేసి వాహనాలు వర్షాలు కారణంగా ఎక్కడకక్కడే నిలిచిపోయాయి. గనుల్లో వర్షపు నీరు చేరడంతో ప్రాజెక్ట్ అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాదు, ఎంవి నరసింహారావులు వర్షపు నీటిని యుద్ధ ప్రాతిపదికన పైపుల ద్వారా బయటకు తీసే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. నియోజకవర్గంలో రైతులకు సాగునీటి నీ అందించే మధ్యతర ప్రాజెక్టు లైన బేతుపల్లి పెద్ద చెరువు నీటి సామర్థ్యం 16 అడుగుల గాక ఇప్పటివరకు ఈ వర్షాలు వల్ల 14 అడుగుల కు నీరు చేరుకోగా, లంక సాగర్ ప్రాజెక్టు నీటి సామర్థ్యం 16 అడుగులకుగానుఇప్పటివరకు ఈ వర్షాలు వల్ల ఈ ప్రాజెక్టులోకి ఎనిమిది అడుగుల నీరు చేరుకుందని నీటిపారుదల శాఖ డి ఈ మరియన్న ప్రభాతవార్తకు శుక్రవారం తెలిపారు.

# అధికారుల నిర్లక్ష్యం - చెరుకు రైతుకు శాపం

- నీట మునిగిన రెండున్నర ఎకరాల చెరుకు తోట
- న్యాయం కోసం కలెక్టరేట్ ముందు నిరాహార దీక్ష చేస్తా
- బాధిత రైతు అడపాల రమేష్ బాబు వెల్లడి

నేలకొండపల్లి, జూలై 25 ప్రభాతవార్త :





అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా చెరుకు రైతుకు శాపంగా మారింది. కాలువ కట్ట పక్కన పంట కాలువ తీయకపోవడం వలన స్థలం ఆక్రమణకు గురి కావటం, ర్యాంపు వలన చెరుకు రైతు, నిండా మునిగి పోయాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అమ్మగూడెం గ్రామానికి చెందిన ఆడపాల రమేష్ బాబు అనే రైతుకు రెండున్నర ఎకరాల భూమిలో చెరుకు పంట సాగు చేస్తున్నాడు. నందిగామ బ్రాంచ్ కెనాల్ పక్కన ఉన్న పొలంకు పంట కాలువలు లేకపోవడంతో వరద నీరు అంతా రైతు పొలంలోకి చేరుతుంది. కాగా గ్రామానికి చెందిన మరో రైతు వరద నీరు వెళ్లకుండా ర్యాంపు ఏర్పాటు చేసుకున్నారు. దీని వల్ల రైతు రమేష్ బాబు వేసుకున్న బ్రుర కూడా పూడ్చారు. దీంతో వచ్చిన నీరంత బాధిత రైతు రమేష్ బాబు పొలంలోనే నిలుస్తుంది. దాదాపు రెండు లక్షల వరకు సాగు ఖర్చుల కోసం అప్పులు చేసాడు. ప్రస్తుతం చెరుకు పంట అంతా నీరు నిలిచి కుళ్ళి పోయే అవకాశం ఉంది. ఇరిగేషన్ ,రెవెన్యూ అధికారులకు తన గోడు చెప్పినా పట్టించుకోవడం లేదని రైతు రమేష్ బాబు ఆవేదన వ్యక్తం చేసారు. ర్యాంపు తీసేసి లేదా తాను వేసిన బ్రురను పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లేని పక్షంలో జిల్లా కలెక్టరేట్ ముందు నిరాహార దీక్ష చేస్తానని బాధిత రైతు అడపాల రమేష్ బాబు విలేకరులకు తెలిపారు. ఇరిగేషన్ ,రెవెన్యూ అధికారుల తీరు పట్ల బాధ్యత రైతు రమేష్ బాబు ఆగ్రహం వ్యక్తం చేసారు. గతంలో కూడా ఇదే మాదిరిగా చేయడం వలన చెరుకు పంట పూర్తిగా నష్టపోయానని రైతు అడపాల రమేష్ బాబు వాపోయాడు.

## కార్మికుల కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

- టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి పగిడికత్తుల రామదాసు డిమాండ్
- టియుసిఐ ఆధ్వర్యంలో ధర్నా ఆందోళన

నేలకొండపల్లి, జూలై 25 ప్రభాతవార్త :





కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, కార్మికుల పెన్షన్ ను రూ.9 వేలు ఇవ్వాలని, పని భారాన్ని వ్యతిరేకించాలని డిమాండ్ చేస్తూ టియుసిఐ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు టియుసిఐ( ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా ఆందోళన నిర్వహించారు. జీవో నెంబర్ 282 ని రద్దు చేయాలని, 10 గంటల పని దినాన్ని రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని విధానంను కొనసాగించాలని వారు నినాదాలు చేస్తూ ధర్నా ఆందోళన నిర్వహించారు. అనంతరం, నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు వారు వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు మాట్లాడుతూ దశాబ్దాలుగా కనీస వేతనాలు లేకుండా అధిక పని గంటలు గ్రామపంచాయతీ వైద్య, విద్య విద్యుత్ , కేజీబీవీ తదితర ప్రభుత్వ రంగాల్లో పనిచేసే వర్కర్స్ శ్రమదోపిడికి గురవుతున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కార్మికులను రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చిందని, ఆహామీ దృష్ట్యా కార్మికుల అందరిని రెగ్యులర్ చేయాలని కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. గ్రామపంచాయతీ, విద్యా , వైద్య , రైల్వే, మున్సిపల్ తదితర ప్రభుత్వ రంగాల్లో పని చేసే కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రమోషన్ లు లేకుండా మగ్గిపోతున్నారని ఆయన ఆవేదన చెందారు. ఏ విధమైన జీవోలను ప్రభుత్వ రంగాల్లో పనిచేసే కార్మికులకు అమలు కావడం లేదని దీని వలన తీవ్ర వివక్ష ఎదుర్కొంటున్నారని ఆయన చెప్పారు. కార్మికులకు పని భారం పెరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఈ ఎస్ఐపిఎఫ్ హెల్త్ స్కీములు, ప్రమాద బీమా వంటి న్యాయ హక్కులు కూడా కార్మికులకు లేవని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 31వ తేదీన జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ పాలేరు ఏరియా నాయకులు పెదపాక వెంకన్న, పసుపులేటి సైదులు, పిచ్చయ్య, హిరాలాల్ ,వెంకటేష్, అనిత, వీరకుమారి, దుర్గారావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిజన్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలి

- వైద్య ఆరోగ్య ప్రత్యేక శిక్షణ కార్యక్రమం
- వైద్యురాలు దుర్గ భవాని

పినపాక, ప్రభాతవార్త, జూలై 25:



వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకుంటూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గాభవాని సూచించారు. ఇండి జీనియస్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వలస గుత్తి కోయ ఆదివాసి గ్రామాలలోనీ ప్రజల హెల్త్ వాలంటరీ లకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆరోగ్య శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణ,చిన్న పిల్లల ఆరోగ్య సంరక్షణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వర్షాకాలంలో వ్యాధులు అయిన మలేరియా డెంగ్యూ, టైఫాయిడ్, డయేరియా లాంటి వ్యాధుల అరికట్టే విధానాల గురించి శిక్షణ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం ఏరియా హాస్పిటల్ గైనకాలజిస్ట్ సాత్విక హాజరై గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై సుదీర్ఘంగా శిక్షణను ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు దుర్గాభవాని, వైద్యులు మధు,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఇండిజినియస్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ సంస్థ వైద్యులు లక్ష్మణ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్. ధ్యుతి,మణుగూరు,పినపాక,జానంపేట, కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రల పరిధిలోని వలస ఆదివాసి గ్రామ ప్రజలలోని హెల్త్ ఎడ్యుకేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.




## కార్పొరేట్ కంపెనీల చేతుల్లో దేశీయ వ్యవసాయ రంగం తాకట్టు

- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు ధ్వజం

నేలకొండపల్లి, జూలై 25 ప్రభాతవార్త :




అమెరికా సామ్రాజ్యవా దకార్పొరేట్ కంపెనీల చెప్పు చేతుల్లో దేశీయ వ్యవసాయ రంగాన్ని ప్రధాని మోడీ తాకట్టు పెట్టారని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు తీవ్రంగా ధ్వజమెత్తారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం మండల మహాసభ ఇంటూరి అశోక్ అధ్యక్షతన నేలకొండపల్లి లోని రావెళ్ల సత్యనారాయణ భవన్ నందు జరిగింది. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక సంస్కరణల మూలంగా దేశీయ వ్యవసాయం నిర్వీర్యం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాల ఫలితంగా వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభంలోకి కూరుకు పోయిందన్నారు. వ్యవసాయంలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు వల్ల రైతులు అత్యధిక పంట ఉత్పత్తులు సాధించి ప్రపంచ వ్యాప్తంగా అగ్రగామిగా నిలిచిన అందుకు తగిన ఫలితం రైతుకు దక్కడం లేదన్నారు. పెరిగిన వ్యవసాయ సాగు పెట్టుబడి ఖర్చులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరలు చెల్లించకపోవడంతో రైతు బతుకు ప్రశ్నార్థకమైందని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. ప్రపంచ వ్యాప్తంగా అమెరికా, బ్రిటన్ లాంటి సామ్రాజ్యవాద దేశాలలో పండిన పంట ఉత్పత్తులకు స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో దిగుమతి చేసుకోవడంలో ఘరానా మోసం జరుగుతుందన్నారు. ఫలితంగా మన పంట ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధరలు లేక అప్పుల భారంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 13న దేశవ్యాప్తంగా 546 రైతు సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాలలో రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం నుండి రైతుని దూరం చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేసిందని ఆయన ఆరోపించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ రంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు రైతు సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాలకు గ్రామీణ ప్రాంతాలలోని రైతులు ఐక్యంగా కదలి రావాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న చర్యలను తిప్పికొట్టేందుకు రైతులంతా




తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. అనంతరం, తెలంగాణ రైతు సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా ఇంటూరి అశోక్ ,రచ్చ నరసింహారావులతో పాటు మరో 14 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కెవి రామిరెడ్డి, ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, రైతు సంఘము నాయకులు ఆలగడప అంజయ్య, దండా సూర్యనారాయణ, ఎడ్ల తిరుపారావు, యలమద్ది లెనిన్, ఏలూరి రామారావు, గుగులోతు వీరు, గుడవర్తి వెంకటేశ్వరరావు, పగడాల నాగేశ్వరరావు, తాళ్లూరి శ్రీనివాసరావు, ఎల్లయ్య, దేగల వెంకటేశ్వరరావు, దుగ్గి నరసింహారావు, వాసంశెట్టి నరసయ్య, గురజాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఒక ఒరలో రెండు కత్తులు

**ఎంఎల్ఏ..మాజీ ఎంఎల్ఏ డిష్యూం డిష్యూం**

**భద్రాచలం కాంగ్రెస్‌లో అదుపు తప్పిన ఆధిపత్యపోరు**

**యథేచ్ఛగా భౌతిక దాడులు**

**పోదెం వీరయ్య అనుచరుల దౌర్జన్యమంటూ నిరసనలు**

**తీవ్రంగా గాయపడ్డ శాసనసభ్యుడి వర్గీయుడు శ్రీను**

**హాస్పిటల్లో వెంకట్రావు పరామర్శ**

**ఎస్‌పి కి ఫిర్యాదుతో వీధికెక్కిన పరువుమర్యాదలు**

**"చే" జారిపోతున్న అధికార పార్టీ ప్రతిష్ఠ**

**చోద్యం చూస్తున్న అధిష్ఠానం**

భద్రాచలం/ప్రభాతవార్త

ఒక ఒరలో ఎప్పుడూ రెండు కత్తులు ఇమడవు. అందునా రాజకీయాల్లో అసలు వీలు కాదు. భద్రాచలం అధికార కాంగ్రెస్‌లో ఇప్పుడిదే సూత్రం ఆ పార్టీ పరువుని ఒడ్డునే ఉన్న గోదాట్లో ముంచేస్తున్నది. మాజీ శాసనసభ్యులు రాష్ట్ర అటవీకార్పొరేషన్ ఛైర్మెన్ పొదెం వీరయ్య, ప్రస్తుత శాసనసభ్యులు తెల్లం వెంకట్రావుల మధ్యన పచ్చగడ్డి వేస్తే భగ్గున మండేంత ఘర్షణవాతావరణం ఏర్పడి క్యాడర్‌ని అతలాకుంతలం చేస్తున్నది. రెండు ప్రధాన వర్గాలుగా విడిపోయి, ప్రతీదానికీ ఒకరిపై మరొకరు కత్తులు దూసుకునేదాకా వ్యవహారం చేరింది. తెల్లం ప్రధాన అనుచరుడు రాయల శ్రీనుపై మాజీ ఎంఎల్ఏ వర్గం భౌతిక దాడికి పాల్పడగా అతను తీవ్ర గాయాలతో హాస్పిటల్ పాలయ్యాడు. పొదెం వీరయ్య వర్గీయులు కొందరు ఆయన సమక్షంలోనే తనపై హత్యాయత్నానికి పాల్పడ్డారని, అయినా పెద్దవారుగా వీరయ్య వారించకపోగా ప్రోత్సహించారని, ఆసమయంలో ఆయన గన్‌మెన్‌లు ఉండటం వల్ల తాను బతికిపోయానని, తన కుమారుడి సమక్షంలోనే తనను హింసించారని బాధితుడు శ్రీను వాంగ్మూలంలో పేర్కొన్నారు. ఈనెల 5న దుమ్ముగూడెం లో జరిగిన సమావేశంలో తెల్లం వెంకటరావుకు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో తాను ఓ పోస్ట్ పెట్టానని, కాంగ్రెస్ వారంతా ఇలా విబేధాలతో పార్టీ మనుగడని నాశనం చేయవద్దని మాత్రమే తానందులో పొందుపరచగా, అనవసర ఆగ్రహంతో ఇలా తనను కొట్టారని తను వాపోయాడు. ఈ సంఘటనలో అతను తీవ్రంగా గయపడి వైద్యశాలలో చికిత్స పొందుతుండగా, ఎంఎల్ఏ



స్వయంగా పరామర్శించడమే కాకుండా, ఎస్‌పి ఫిర్యాదు కూడా చేయడంతో విషయం వీధికెక్కింది. అడుగడుగునా ఇవే విబేధాలు హద్దులు దాటుతున్నట్లు క్యాడర్ నొచ్చుకుంటున్నది. తాము ఎంతో శ్రమించి ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్‌ని బతికించుకుంటూ వస్తున్నా.,నేతల మధ్యన ఆధిపత్య పోరు తమ కష్టాన్ని వృధా చేస్తున్నదని వాపోతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతీ దాంట్లో ఒకరి పొడ మరొకరికి గిట్టడం లేదు. నిజానికి తెల్లం వెంకటరావు బిఆర్‌ఎస్ నుంచి విజయం సాధించి కాంగ్రెస్ పంచన చేరిన కారణంతో ఒకరకంగా ఇక్కడ రెండు విభిన్న ఆలోచనలుగల కార్యకర్తలంతా ఒకేగూటికింద పనిచేయాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. ఇదిగో దీనివల్లే మనస్పర్ధలు కట్టు తప్పుతున్నాయి. పార్టీ అన్నాక క్యాడర్‌మధ్యన లేదా ద్వితీయ తృతీయ శ్రేణి లీడర్ల మధ్యనా ఏదో ఓ అసంతృప్తో, ఇంకోటో సహజం. కానీ ఇక్కడున్న



పరిస్థితి అది కాదు. అసలు భావసారూప్యతే లేని రెండు వేర్వేరు గ్రూపులు సామరస్యంతో పనిచేయాల్సి ఉన్న ఓ విచిత్రం. అందువల్ల ఇద్దరినీ సమన్వయపరచడమనేది అంత తేలికైన విషయం కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దుమ్ముగూడెం సమావేశంలో నేరుగా తెల్లం వెంకటరావు టార్గెట్ అయ్యారు. "ఆయన అసలు మన పార్టీ కాదు" అనే వ్యాఖ్యలు నిజంగా పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నట్లే. ఇది ఈనెల 5న జరిగింది. దాదాపు 20 రోజులు కావస్తున్నది. ఇంత తీవ్ర కామెంట్స్ చేసినా, పార్టీ అధిష్ఠానం ఎందుకు పట్టించుకోలేదో, ఎందుకు ఇద్దరినీ సమన్వయపరిచే ప్రయత్నం చేయలేదో తెలియదు. తప్పుందా నిజంగా హైకమాండ్‌దే. రోమ్ తగలబడుతుంటే, ఫిడేల్ వాయించుకుంటూ గడిపిన నీరో చక్రవర్తి మాదిరి చోద్యం చూస్తుంటే దీన్ని ఇంకెవరు దార్లో పెడతారు. ఈరోజు ఇది అయింది రేపు మరోటి అవుతుంది. ఇక్కడ ఎవరిదో ఒకరిదే తప్పని అనడం కూడా సహేతుకం కాదు. దెబ్బలు తిని హాస్పిటల్ పాలయ్యాడు కాబట్టి, రాయల శ్రీను వాదన ప్రముఖంగా తెరమీదకు వస్తుంది. ఏదైనా సమస్య ఉంటే మాట్లాడుకోవాలి తప్ప, ఇలా దాడులకు తెగబడటం మాత్రం సహేతుకం కాదు. ఈ పర్యవసానాలను ఎవరూ ఆమోదించరు. ఐతే ఇప్పుడెవరైతే ఆరోపణలు ఎదుర్కొంటున్నారో వాళ్ళని పలుకరించినా, వారు చెప్పేది వింటున్నప్పుడూ అందులోనూ న్యాయముందని అనిపించవచ్చు. అయినా వ్యవహారం భౌతిక దాడుల దాకా రాకూడదు. ఒకరిపై మరొకరు బహిరంగ ధూషణలకు దిగరాదు. భద్రాచలం అధికార కాంగ్రెస్‌లో వర్గ విబేధాలు పతాకస్థాయికి చేరిపోయాయి. అధిష్ఠానం ఇకనైనా కళ్లు తెరవకుంటే ఇక ఈ సిగ్మెంట్‌లో దీన్ని బాగుచేసేవారెవరూ ఉండరు.

# అవినీతి మురళీధర్‌తో ములఖత్ అయిన మాజీ ఎమ్మెల్యే

**కాళేశ్వరం అవినీతి ముద్ర పడ్డ అధికారితో ఆర్థిక సంబంధాలు**

**మరో కాంట్రాక్టర్‌ను విచారిస్తున్న ప్రత్యేక నిఘా వర్గాలు**

ఖమ్మం బ్యూరో,(ప్రభాతవార్త)

కాళేశ్వరంతో పాటు పలు నీటిపారుదల ప్రాజెక్ట్ లకు ఇంజనీరింగ్ చీఫ్ గా వ్యవహరించిన మురళీధర్ రావు పై పలు అవినీతి ఆరోపణలు రావడంతో ఏసీబీ అధికారులు ఆయనను ఇటీవల అరెస్ట్ చేసి చంచల్ గూడ జైలు కు పంపారు.ఆదాయానికి మించిన మితిమీరిన ఆస్తులు కూడా బెట్టిన అంశంపై అవినీతి నిరోధక శాఖ విచారిస్తోంది.ఈనెల 15న ఆయనకు సంబంధం ఉన్న రాష్ట్రంలోని హైద్రాబాద్, కరీంనగర్, వరంగల్ తదితర జిల్లాలలో ఏకకాలంలో 11 చోట్ల ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించి జైలు కు పంపారు.జైలు కు వెళ్లిన మొదటి రోజునే ఉమ్మడి జిల్లాకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే,మరో బడా కాంట్రాక్టర్ ములాఖత్ లో ఆయనను జైలులో కలవడంతో చర్చనీయాంశంగా మారింది.కుటుంబ సభ్యుల కంటే ముందే వెళ్లి కలిసిన మాజీ ఎమ్మెల్యే, మరో బడా కాంట్రాక్టర్ ఐదు రోజుల క్రితం మరోసారి చంచల్ గూడ జైలులో భేటి కావడంతో రాష్ట్ర ప్రభుత్వం వీరిపై నిఘా వేసినట్లు తెలుస్తోంది.ఈమేరకు నిఘా వర్గాలు మురళీధర్ రావు కు సంబంధించిన ఆస్థులలో వీళ్ల ఏమైనా బీనామిలుగా ఉన్నారా...?అనే అంశంతో పాటు ఈ ప్రజా ప్రతినిదీ అనుచరులపై,ప్రభుత్వం దృష్టి సారించింది.మురళీధర్ రావు 2013 లో ఉద్యోగ రీత్యా రిటైర్మెంట్ అయినప్పటికీ,అప్పటి నుంచి 2024 వరకు పదవి విరమణ పొందిన కూడా వివిధ హోదాలలో బాస్ గా వ్యవహరించారు.వాటిలో కాళేశ్వరం నీటిపారుదల ప్రాజెక్ట్ డైరెక్టర్ గా మూసీ రివర్ ఫ్రెంట్ డేవేలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా...తెలంగాణ వాటర్ రిసోర్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా,తెలంగాణ స్టేట్ వాటర్ రిసోర్స్ ఇన్రా అండ్ డేవేలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా మరియు మంజీరా లిఫ్ట్ ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గా పని చేశారు.అన్ని కీలక బాధ్యతలుఆయనే నిర్వహించడంతో పాటు తెలంగాణ లో ఆయన హయాంలోనే అన్ని కీలకమైన ప్రాజెక్ట్ ల నిర్మాణాల్లో ఆయన పాత్ర వహించారు.దింతో ఇఎన్సీ మురళీధర్ రావు పర్యటన కు వచ్చిన సందర్భంలో ఆ ఎమ్మెల్యే తో పాటు బడా కాంట్రాక్టర్ ఒకరు ప్రత్యేక ఆతిథ్యం ఇచ్చేవారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయన సంపాదించిన కోట్లది రూపాయల అవినీతి సొమ్ములో వీళ్ళ భాగస్వామ్యం తో పాటు బీనామిలుగా ఉన్నారనే అంశంపై హైద్రాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం రహస్యంగా విచారణ జరుపుతోంది.

# ప్రతి ఫీవర్ కేసును వైద్య సిబ్బంది ఫాలో అప్ చేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**

**డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతంలో ఫీవర్ సర్వే చేయాలి**

**సీజనల్ వ్యాధులపై సమీక్షించిన అదనపు కలెక్టర్**

ఖమ్మం, జూలై 25, ప్రభాతవార్త

ప్రతి ఫీవర్ కేసును వైద్య సిబ్బంది ఫాలో అప్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, శుక్రవారం సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టేందుకు పారిశుద్ధ్య నిర్వహణ చాలా కీలకమని అన్నారు. మండలంలో వైద్య అధికారి, ఎంపిడిఓ, ఎంపిఓ సమన్వయంతో పని చేయాలని, క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు ఫీల్డ్ లెవల్ అందుబాటులో ఉండాలని అన్నారు.సీజనల్ వ్యాధులు లక్షణాలు గల వారికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, వ్యాధికి గురైన వారికి చికిత్స అందించడంతో పాటు ఆ ప్రాంతంలో ఫీవర్ సర్వే నిర్వహించాలని, ఆ ప్రాంతంలో 150 ఇండ్లకు అన్ని వైపులా ఫాగింగ్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఆశా కార్యకర్త వద్ద 20 ఆర్.టి.జి. నిర్ధారణ కిట్లను అందించాలని, ఫీవర్ సర్వే సమయంలో లక్షణాలు గల వారికి క్షేత్ర స్థాయిలో పరీక్షలు నిర్వహించేలా చూడాలని అన్నారు. ఆశా కార్యకర్తలు గ్రామాలలో ఎక్కడ గుంతలు, నీటి నిల్వ ఉన్నచోట్ల దోమలు వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో డెంగ్యూ పాజిటివ్ కేసు ప్రైవేట్ ఆస్పత్రిలో నమోదైన మనకు సమాచారం అందేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి ఆసుపత్రి ఔట్ పేషెంట్ లో నమోదయ్యే ఫీవర్ కేసులను ఈ.పి.హెచ్.ఎం.ఎస్. పోర్టల్ లో నమోదు చేయాలని, ఫీవర్ కేసులను ఏ.ఎన్.ఎం. లు ఫాలో అప్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. లోతట్టు ప్రాంతాలలో రెగ్యులర్ గా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. డెంగ్యూ నిర్ధారణ జరిగిన ప్రతి పేషంట్ కు అవసరమైన చికిత్స కట్టుదిట్టంగా అందించాలని అన్నారు. పి.హెచ్.సి వద్ద అవసరమైన మందులు, లిక్విడ్స్ అందుబాటులో పెట్టాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యనిర్వహణకు స్థానిక సంస్థల అధికారులు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని, ప్రతి రోజూ పారిశుధ్య పనులను పర్యవేక్షి ంచాలని అన్నారు. రోడ్లపై నీరు నిల్వ ఉండే డ్రైనేజీలు, ఇతర గుంతలలో పెద్ద ఎత్తున ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు. రాబోయే 2 వారాల్లో ప్రతి గ్రామపంచాయతీ ఓ.హెచ్.ఎస్.ఆర్. దగ్గర పరీక్షలు నిర్వహించాలని అన్నారు. వాటర్ ట్యాంకర్ లను రెగ్యులర్ గా శుభ్రం చేయాలని, త్రాగునీటి క్లోరినేషన్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో కలుషిత త్రాగునీటి సంబంధిత సమస్యలు ఎక్కడా రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో ఉండే విద్యా సంస్థల్లో పారిశుధ్య నిర్వహణకు స్థానిక సంస్థలు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో రెగ్యులర్ హెల్త్ చెకప్ నిర్వహించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు అరికట్టడంలో ఎక్కడైనా నిరక్ష ్యం వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, డీపీఓ ఆశాలత, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్,డిప్యూటీ సిఈఓ నాగపద్మజ, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఆసుపత్రి సూపరింటెండెంట్లు,ఎంపీడీఓలు, వైద్య అధికారులు, ఎంపీఓలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.